01ATP04 FF_01ATP04 FF.qxd 04-11-2022 PM 10:59 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 05 నవంబర్ 2022 పేజీలు : 04

కరువు జిల్లాకు నజరానా సూపర్ స్పెషాలిటీ దవాఖానా

ఆధునిక శైలిలో నిర్మించిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి , 128 స్లైస్ సామర్థ్యం గల సిటీ స్కాన్ యంత్రం

ఆసుపత్రి ముఖ్య పరిపాలన అధికారి (హెచ్ఏ) ఆచార్య శ్రీనివాస్ శౌరి

అనంతపురం టౌన్, నవంబర్ 4 ప్రభాతవార్త

కరువు..కష్టాలు కన్నీళ్లు వెతలు అన్ని కలిస్తే అనంతపురం జిల్లా అవుతుంది. వీటన్నింటికి తోడు పులిమీద పుట్రల వైద్యానికి కరువైన జిల్లా అనంత. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అనంతపురం జిల్లాకు ప్రధానమంత్రి స్వస్తియా సురక్ష యోజన పథకం కింద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి మంజూరైన విషయం జిల్లా వాసులకు తెలిసిందే. ఈ సూపర్ స్పెషాలిటీ కరువు జిల్లాలోని ప్రజానీకానికి ఒక రకంగా వరమని చెప్పవచ్చు. దాదాపు 150 కోట్ల నిధులతో 130 కోట్లు కేంద్ర ప్రభుత్వం 20 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం నిధులతో పీఎం ఎస్ఎస్వై పథకం కింద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని కరువు జిల్లాలో నెలకొల్పారు. ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రంలో కేవలం విజయవాడ అనంతపురం జిల్లా కేంద్రంలో మాత్రమే సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను కేంద్రం మంజూరు చేసింది. దీంతో రాష్ట్రంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను కేంద్రం మంజూరు చేసింది. దీంతో రాష్ట్రంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రత్యేకత సంతరించుకుంది. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సర్వజన వైద్య శాలలో జిల్లా ప్రజానీకానికి వైద్యం భరోసా ఇవ్వలేదని విమర్శలు నేపథ్యంలో ఈ సూపర్ స్పెషాలిటీ అనంతపురం జిల్లా వాసులకు వైద్యం విషయంలో ఆశా కిరణంగా వరంగా భావిస్తున్నారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పరంగా అత్యంత ఆధునిక శైలిలో నిర్మించారు. దీంతోపాటు రోగులకు రోగ నిర్ధారణ కోసం ఆధునిక వైద్య పరికరాలు సమకూర్చారు. సిటీ స్కాన్ యంత్ర పరికరం మహా అయితే 16 స్లైస్ సామధ్యంతో ప్రభుత్వ వైద్య శాలలో ప్రస్తుతం ఉన్నాయి. కానీ ఈ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో 128 స్లైస్ సామర్థ్యం మున్న సిటీ స్కాన్‌యంత్రం నెలకొల్పారు. బ్లడ్ బ్యాంకు సౌకర్యము ఉండి, రోగులు ఏ బ్లడ్ బ్యాంకులకు వెళ్లకుండా రక్తం అన్ని వేళలా ఈ ఆసుపత్రిలో లభ్యమవుతోంది. దీంతో అత్యంత కష్టమైన ప్రమాదాలు జరిగిన సమయంలో రక్తానికి ఎదురు చూడకుండా ఈ ఆసుపత్రిలోనే రక్తం దొరుకుతూ పేద రోగులకు ధైర్యాన్ని నింపుతోంది. జి ప్లస్ ఫోర్ నిర్మాణంతో ఐదు అంతస్తుల ఆధునిక నిర్మాణం ఈ సూపర్ స్పెషాలిటీ సొంతం. ఏడు ఎకరాల సువిశాల స్థలంలో నిర్మితమైన ఈ ఆసుపత్రిలో 16 విభాగాలతో ఎనిమిది క్లినికల్ విభాగాలు 8 క్లినికల్ సపోర్టెడ్ డిపార్ట్‌మెంట్లు

మిగతా 3 లో

జాబ్ మేళాకు విశేష స్పందన

- 5000 మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్.. 2600 మంది హాజరు
- 530 మంది విద్యార్థులకు ఉద్యోగాలు

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి

ఎస్కేయూ, నవంబర్ 4 ప్రభాతవార్త

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాకు మంచి స్పందన లభించింది. 5వేల మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా, 2600 మంది విద్యార్థులు హాజరయ్యారు. 530 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారు. ఇంకా 300 మంది విద్యార్థులు షార్ట్ లిస్ట్ అయినట్లు అధికారులు తెలిపారు. ఉదయం ఎస్కేయూలోని భువన విజయం ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాప్తాడు ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థికిఉద్యోగ కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. పెద్ద ఎత్తున ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. వైస్ ఛాన్స్‌లర్ రామకృష్ణారెడ్డి, రిజిస్ట్రార్ లక్ష్మయ్య, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బాలసుబ్రహ్మణ్యం, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాకు హాజరైన అభ్యర్థులు

నియామక పత్రాలను అందజేస్తున్న ఎస్కేయూ విసి, ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి

కర్ణాటకలో కేసు నమోదు.. ఆంధ్రాలో సోదాలు

- రైల్వే పనుల్లో అధికారుల అవినీతిపై సిబిఐకి ఫిర్యాదు
- రైల్వే కాంట్రాక్ట్ పనులు చేస్తున్న వెంకటేశ్వరరావు
- అధికారుల అవినీతిపై వెంకటేశ్వరరావు వద్ద సాక్షాల కోసం సోదాలు
- పత్రాలు స్వాధీనం చేసుకున్న సిబిఐ అధికారులు
- అండగా ఉంటాం.. భయం వద్దు.. : నారా లోకేష్
- రాజకీయ కుట్రతోనే సిబిఐ సోదాలు: సవిత
- బిసి నేతలపై దాడులు : బికె.పార్థసారథి
- బిసిల ద్రోహి జగన్‌మోహన్‌రెడ్డి : మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప

పత్రాలను తనిఖీ చేస్తున్న సిబిఐ అధికారులు

మాట్లాడుతున్న బికె.పార్థసారథి

పెనుకొండ, నవంబర్ 4 ప్రభాతవార్త

కర్ణాటకలో కేసు నమోదు చేసి ఆంధ్రాలో సిబిఐ సోదాలు చేపట్టారు. రైల్వే కాంట్రాక్టు పనులలో రైల్వే అధికారులకు కాంట్రాక్టర్ల నుంచి పెద్ద మొత్తంలో నగదు ముట్టచెప్పినట్లు సిబిఐకి ఫిర్యాదు అయింది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా రైల్వే కాంట్రాక్టర్ల గృహాల్లో సిబిఐ సోదాలు చేపట్టారు. ఈ నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత భర్త వెంకటేశ్వరరావు రైల్వే కాంట్రాక్టర్ కావడంతో శుక్రవారం పెనుకొండలో వారి స్వగృహంలో సిబిఐ సోదాలు చేపట్టారు. ఉదయం 6:30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సోదాలు నిర్వహించారు. బ్యాంకు అధికారులను సైతం పిలిపించి వారి నుంచి వివరాలను సేకరించారు. పలు కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సవిత ఇంటి వద్దకు చేరుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాజకీయ కుట్రతోనే సవిత భర్తపై కేసు నమోదు చేసి భయభ్రాంతులకు గురి చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని తేదేపా నాయకులు, కార్యకర్తలు పేర్కొంటున్నారు.

ఇంటిలో భర్త లేని సమయంలో..

సవిత భర్త వెంకటేశ్వరరావు ఇంటిలో లేడని చెప్పినప్పటికీ అధికారులు ఇంటిలోపలికి చొచ్చుకు వచ్చి తమ సెల్ ఫోన్‌లను లాక్కున్నారని సవిత వాపోయింది. మేము అన్ని విధాలుగా విచారణకు సహకరిస్తామన్న వినకుండా ఇంటిలోకి చొచ్చుకు రావడం ఎంతవరకు సబబు అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

అండగా ఉంటాం.. భయపడొద్దు : నారా లోకేష్

రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని దాడులు చేసిన భయభ్రాంతులకు గురి చేసిన భయపడొద్దని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సవితకు ఫోన్‌లో ధైర్యం చెప్పారు పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని, అధైర్య పడొద్దని, ఇలాంటి తాటాకు చప్పుళ్లకు భయపడే ప్రసక్తే లేదని, ఎదురు తిరిగి పోరాటం చేయాలని ఆయన పేర్కొన్నట్లు తెలిసింది.

రాజకీయ కుట్రతోనే సిబిఐ సోదాలు : సవిత

వైఎస్ఆర్‌సిపి పార్టీ నాయకులు తనపై రాజకీయ కుట్రతోనే సిబిఐ సోదాలు చేయించారని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శిసవిత ఆరోపించారు. తన రాజకీయ ఎదుగుదలను ఓర్వలేక తనను ఆర్థికంగా దెబ్బతీయాలని కుట్రలు పన్నుతున్నారని ఆమె విమర్శించారు. తన భర్త 30 ఏళ్లుగా రైల్వే క ఆంట్రాక్టర్‌గా ఎన్నో పనులు చేశారని ఎలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడలేదని అలాంటి వ్యక్తిపై అక్రమ కేసులు బనాయించి సిబిఐతో సోదాలు చేయించడం దుర్మార్గమైన చర్య అని ఆమె ధ్వజమెత్తారు. తనపై కూడా లేనిపోని కేసులు నమోదు చేయించారని తన క్వారీపై విజిలెన్స్ దాడులు చేయించి తనను ఆర్థికంగా దెబ్బతీస్తున్నారని ఆమె విమర్శించారు. అధికార పార్టీ ఎన్ని కుతంత్రాలు పన్నినా తెలుగు దేశం పార్టీ విజయం కోసం శక్తివంచన లేకుండా పని చేస్తామన్నారు. ఇలాంటి అక్రమ కేసులు ఎన్ని బనాయించిన వెనక్కు తగ్గే ప్రసక్తే లేదని ఆమె పేర్కొన్నారు.

బిసి నేతలపై దాడులు : బి.కె.పార్థసారథి

బిసి నేతలపైనే దాడులు చేస్తున్న వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం అని శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బికె.పార్థసారథి పేర్కొన్నారు. బిసిలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామంటూ కపట ప్రేమ చూపిస్తున్న మిగతా 4 లో

భగవాన్ సత్యసాయి జయంతి వేడుకలపై సమీక్ష

- అన్ని శాఖల అధికారుల సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలి
- ఈనెల 23న కేంద్ర పర్యాటక మంత్రి కిషన్ రెడ్డి రాక
- జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్, ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్, ఎస్పి రాహుల్‌దేవ్ సింగ్, ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి,

శ్రీసత్యసాయి జిల్లా, నవంబర్ 04, ప్రభాతవార్త ప్రతినిధి:

ఆధ్యాత్మిక క్షేత్రమైన పుట్టపర్తిలో శ్రీసత్యసాయి జిల్లా ఏర్పాటు అనంతరం జరుగుతున్న భగవాన్ శ్రీసత్యసాయి బాబా ప్రప్రథమ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్, పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి అధికారులను పిలుపునిచ్చారు. శుక్రవారం పుట్టపర్తిలోని కలెక్టర్ కార్యాలయం నందు మినీ కాన్ఫరెన్స్ హాలులో భగవాన్ శ్రీసత్యసాయి బాబా 97వ జయంతి ఉత్సవాల పై వివిధ శాఖల అధికకారులతో ముందస్తు ఏర్పాటు చేసేందుకు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి రాహుల్‌దేవ్ సింగ్ సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, పుడా ఛైర్‌పర్సన్ లక్ష్మినరసమ్మ, శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మెంబర్ ఎస్.జి.చలంలతో కలసి కలెక్టర్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 18 నుండి 24వ తేది వరకు జరిగే జయంతి ఉత్సవాల కొరకు ఈ నెల 15వ తేది నుండి కలెక్టరేట్‌లో కంట్రోల్‌రూమ్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పుట్టపర్తి పట్టణంలోని బస్టాండ్, రైల్వే స్టేషన్ తదతర ప్రాంతాలలో హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేయాలని, పుట్టపర్తిలో శానిటేషన్ కార్యక్రమాలను జాగ్రత్తగా చేపట్టాలని, యాంటీ మలేరియా ఆపరేషన్లు ఎక్కువగా చేయాలని, ఫాగింగ్ చేపట్టాలని, మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచాలని, అవసరమైతే మొబైల్‌మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలన్నారు. డ్రైనేజీలను శుభ్రంగా ఉంచాలని, ఎక్కడా కూడా వర్షం పడినా నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రద్దీకి అనుగుణంగా ఆర్‌టిసి బస్సు ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట్ల తగిన సిబ్బందితో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. చిత్రవతి నది పరివాహక ప్రాంతాన్ని విద్యుత్ దీపాలంకరణతో ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట్ల ఆంబులెన్స్‌లను అందుబాటులో ఉంచాలన్నారు. పట్టణంలోని అప్రోచ్ రోడ్లు, ఇంటర్నల్ రోడ్లు, మిగిలిన రహదారుల మరమ్మత్తు పనులు, జింగిల్ క్లియరెన్స్ పనులుచేటప్టాలన్నారు. పట్టనంలో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని, జయంతి వేడుకలకు హాజరయ్యే భక్తులకు భోజనవసతి, పుట్టపర్తికి దగ్గరలోని పర్యాటక ప్రాంతాలను తెలిపే విధంగా బోర్డులు ఏర్పాటు చేయాలని, విద్యుత్ సరఫరా నిరంతరం జరగాలని, త్రాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. సత్యసాయి బాబా జయంతి వేడుకల సందర్భంగా ఏర్పాట్ల విషయమై ఎలాంటి లోటు పాట్లు ఎదురుకాకుండా ఇందుకోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకొని ఏర్పాట్లను ఈ నెల 12వ తేదిలోపు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. అలాగే ఈ నెల 23వ తేదిన కేంద్ర పర్యాటక శాఖమంత్రి కిషన్ రెడ్డి పర్యటన ఉంటుందన్నారు. కదిరి, ధర్మవరం, హిందూపురం మున్సిపాలిటీ కమీషనర్లు కూడా ఈ ఉత్సవాలకు విధులు కేటాయించడం జరుగుతుందన్నారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రపంచ నలుమూలల నుండి అనేక మంది భక్తులు పుట్టపర్తికి వస్తారన్నారు. మున్సిపల్ శాఖ వారి ఆధ్వర్యంలో పట్టణంలోని పలు రోడ్లు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అందుకు తాత్కాలికంగా రోడ్లు శుభ్రపరిచే కార్మికులను వందమంది నియమించుకోవాలన్నారు. పుట్టపర్తి పట్టణ పరిసర ప్రాంతాల్లో ఆహ్లాదకర వాతావరణం కల్పించాలని, టూరిజం వారి ఆధ్వర్యంలో చిత్రావతి నది పరివాహక ప్రాంతం విద్యుత్ అలంకరణ తదితర పనులు వారం రోజుల్లో మిగతా 4 లో

హాజరైన వివిధ శాఖల అధికారులు

అధికారులారా ప్రజారోగ్యాలను కాపాడండి

- టిడిపి నేత, పిజేఆర్ ట్రస్టు అధినేత పెరుమాళ్ళ జీవానందరెడ్డి డిమాండ్

సమస్యలను పరిష్కరించాలని పెరుమాళ్ళను వేడుకుంటున్న వృద్ధురాలు,టీచర్స్‌కాలనీలో ఇంటి చుట్టూ మడుగు ఉన్నటువంటి దృశ్యం.

పామిడి, అక్టోబర్ 04 ప్రభాతవార్త

పామిడి పట్టణంలో ఎక్కడచూసినా లోపించిన పారిశుద్ధ్యం అస్థవ్యస్థంగా మారిన డ్రైనేజీ కాలువలు కంపుగొడుతుండటం ద్వార దోమలు విజృంభిస్తున్నా యని ఫలితంగా ప్రజల జీవన విధానం ప్రశ్నార్థకంగా మారుతోందని అధికారులు ప్రజారోగ్యాలను పరిరక్షించటంలో పూర్తిగా విఫలం అయ్యారని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పిజేఆర్ ట్రస్టు వ్యవస్థాపకులు పెరుమాళ్ళ జీవానందరెడ్డి ధ్వజమెత్తారు. గ్రామ పంచాయతీ పరిదిలోని 8వ వార్డులో శుక్రవారం పర్యటించిన పెరుమాళ్ళ జీవానందరెడ్డిని సమస్యలు పరిష్కరిస్తూ మమ్మల్ని ఆదుకోవాలంటూ అక్కడి ప్రజలు వేడుకున్నారు. కాలనీలోని పలు ప్రాంతాలను పరిశీలించిన పెరుమాళ్ళ జీవానందరెడ్డి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోడ్ల నిర్మాణం జరగలేదని, పారిశుద్ధ్యం లోపించటం, డ్రైనేజీ అస్థవ్య స్థంగా తయారై వర్షపునీరు డ్రైనేజీనీరు కలిసిపోయి ఎక్కడికక్కడ స్థంభించిపోవటం దోమలు విజృంభిస్తూ ధుర్వాసన వెదజల్లుతోందని, త్రాగునీరు నిలిచిపోయి మా జీవన విధానం అగమ్యగోచరంగా మారిపోయిందని కాలనీవాసులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఆయన మీకు అండగా ఉంటూనే సమ స్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామి ఇచ్చారు. ఈసందర్భంగా పెరుమాళ్ళ జీవానందరెడ్డి మాట్లాడుతూ అధికారులారా ప్రజల సమస్యలపై మీకెందుకంత అలుసు అని ప్రశ్నించారు. ప్రజల సమస్యలను పరిష్క రించటంలో అధికారులు అవలంభిస్తున్న నిర్లక్ష్య విధానాల కారణంగా అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా తయారైందని విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు వివిధ ప్రాంతాలను పరిశీలిస్తూ ప్రజలకు త్రాగునీటిని అందించి వారికి మౌళిక సధుపాయాలను కల్పిస్తూ ప్రజారోగ్యాలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యురాలు దాసరి లక్ష్మికాంతమ్మ, కత్తిమల మల్లయ్య, శ్రీరాము లు, ఆదిరెడ్డి, పాలాక్షిరెడ్డి, మారుతీరెడ్డి, డాక్టర్ మక్బుల్, రామాంజనేయులు, వెంకటేష్, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం ఇన్‌చార్జ్ డీఈవోగా వెంకటక్రిష్ణారెడ్డి

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 4 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా ఇన్‌ఛార్జ్ డీఈవోగా వెంకట క్రిష్ణారెడ్డి శుక్రవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న డీఈవో కె.శామ్యూల్‌ను రాష్ట్ర విద్యాశాఖ కమీషనర్ కార్యాలయానికి బదిలీ చేశారు. ఆయన స్థానంలో పాఠశాల విద్యాశాఖ కడప ఆర్జేడీగా పనిచేస్తున్న వెంకట క్రిష్ణారెడ్డికి ఇన్‌చార్జ్ డీఈవోగా నియామిస్తూ విద్యాశాఖ కమీషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ డీఈవో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మిని మర్యాదపూర్వకంగా కలిసి బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఇన్‌చార్జ్ డీఈవోకు డీఈవో కె.శామ్యూల్, సమగ్రశిక్ష ఏపీసీ కె.తిలక్ విద్యాసాగర్ పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా అనంత పురం డీవైఈవో పద్మప్రియ, గుత్తి డీవైఈవో శంకర ప్రసాద్, ఏడీ క్రిష్ణయ్య, సూపరింటెండెంట్లు, ఉద్యోగులు, ఏఎస్‌వో ఓబుళరెడ్డి, ఏపివోలు మారుతి, నాగరాజు, పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు కూడా కలిసి పుష్పగుచ్చంలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జ్ డీఈవో మాట్లాడుతూ తనను అనంతపురం జిల్లా ఇన్‌చార్జ్ డీఈవోగా కమీషనర్ నియామించడంతో బాధ్యతలు స్వీకరించడం జరిగిందన్నారు. త్వరలోనే రెగ్యులర్ డీఈవో వస్తారన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పశ్చిమ రాయల సీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు దరఖాస్తులను ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారంగానే పరిశీలి స్తామని తెలిపారు.

ఇన్‌చార్జ్ డీఈవోకి పుష్పగుచ్చం అందజేస్తున్న డీఈవో కె.శామ్యూల్, ఏపీసీ కె.తిలక్ విద్యాసాగర్

నియోజకవర్గంలో రైతు సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళనలు చేపడుతాం

- మాజీ శాసన సభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఉన్నం హనుమంతరాయ చౌదరి

కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 4 ప్రభాతవార్త : నియోజకవర్గంలో పలు సమస్యలను పరిష్కరించాలని హంద్రీనీవా ప్రాజెక్టు కుందుర్పి బ్రాంచ్ కెనాల్ కాలువ కోసం భూములు కోల్పోయిన రైతులకు పరిహారం అందించడంలో ప్రభుత్వం విఫలమైందని, 2019లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాయదుర్గం సభలో రెండు నెలలోగా భూ సేకరణ చేసి రైతులకు పరిహారం అందిస్తామని హామీ ఇచ్చినా నేటికి కూడా ఒక్క రూపాయి పరిహారం అందించలేదని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి, నాయకులు కలెక్టర్ నాగలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం రైతుల పట్ల ఇలాగే మొండి వైఖరి కొనసాగిస్తే రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనల చేపడుతాం. గత కొన్ని రోజులుగా వరదలు, కారణంగా పేరూరు డ్యాం గేట్లు ఎత్తడంతో నూతిమడుగుతో పెన్నానదిపై ఉన్న కాజ్ వే బ్రిడ్జి పూర్తిగా కొట్టుకుపోయింది. ఆర్‌అండ్‌బి అధికారులకు తక్షణమే మరమ్మత్తు పనులు ప్రారంభించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్‌కు విన్నవించారు. గత రెండు నెలలుగా కురుస్తున్న వర్షాలకు నియోజకవర్గం పూర్తిగా దెబ్బతిన్న టమోటా, వేరుశనగ వివిధ పంటలకు పంట నష్ట వివరాలు నమోదు చేసి అంచనాలు తయారు చేయడానికి ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్‌ను ఉన్నం మారుతి చౌదరి కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం దేవస్థానం మాజీ ట్రస్టు బోర్డు సభ్యులు ఆర్డి శివశంకర్, మండల కన్వీనర్ డికె రామాంజినేయులు, మాజీ సర్పంచు గాజుల శ్రీరాములు, మాజీ జడ్పిటిసి కొల్లాపూరప్ప, మాజీ సర్పంచు తిమ్మరాయుడు, మాజీ సర్పంచు గోవిందరెడ్డి, మల్లిపల్లి నారాయణ, దాసరి గోపి తదితరులు పాల్గొన్నారు.

మంత్రిగారూ.. అధికార దుర్వినియోగాన్ని పక్కనపెట్టి అభివృద్ధిపై దృష్టి పెట్టండి

- ఉమా మహేశ్వరనాయుడు

ఆర్డిఓకు వినతిపత్రం అందజేస్తున్న తేదేపా నాయకులు

కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 4 ప్రభాతవార్త : నియోజకవర్గంలో మంత్రి అధికార దుర్వినియోగాన్ని పక్కన పెట్టి అభివృద్ధి సాధించాలని కళ్యాణదుర్గం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ మాదినేని ఉమా మహేశ్వర నాయుడు హితవు పలికారు. నియోజకవర్గంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పలు వంతెనలు, కాజ్వేలు, రోడ్లు కొట్టుకుపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఉమా మహేశ్వరనాయుడు తెలిపారు. కంబదూరు మండలంలో పెన్నా నదిపై కూలిన వంతెన పరిశీలించిన అనంతరం పలువురు తేదేపానాయకులతో కలిసి కళ్యాణదుర్గం ఆర్డిఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంత్రి ఎ మ్మెల్సీ ఎ న్నికల సందర్భంగా అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ సమావేశాలు నిర్వహించడమే కాకుండా నామమాత్రపు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాలు చేపట్టి ప్రజలను మభ్య పెడుతున్నారన్నారు. ఇప్పటికైనా మంత్రి నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టి వంతెనలు, కాజ్‌వేలు, రోడ్లు తాత్కాలిక మరమ్మత్తులైనా చేపట్టి విద్యార్థులు, రైతులు, ప్రయాణికులకు వెంటనే సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ దొడగట్ట నారాయణ, పట్టణ అధ్యక్షులు మురళీ, జిల్లా అధికార ప్రతినిధి రామరాజు, జిల్లా కార్యదర్శి తలారి సత్యప్ప, బ్రహ్మసముద్రం మండల కన్వీనర్ శ్రీరాములు, ఆసుపత్రి మాజీ కమిటీ చైర్మన్ లింగ సురేంద్ర, మల్లారెడ్డి, డాబా నాగరాజు, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు బిఎన్.సురేష్, సంజీవ్‌రెడ్డి, అందేపల్లి రామాంజినేయులు, రాష్ట్ర యువత కార్యదర్శి విరుపాక్షి, మొద్దుల వెంకటేషులు, వర్లిరాజు, రోషన్, పెద్దన్న, బంట్రోతు మంజు, తంజిల్, మురళీ, భోగేష్, ఉమేష్, హనుమంతురాయుడు, బ్రిజేష్, రామకృష్ణ, శ్రీధర్, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో స్వాతంత్ర్య సమరయోధుడు చెట్ల రుద్రప్ప కన్నుమూత

శెట్టూరు, నవంబర్ 4 ప్రభాతవార్త : స్వాతంత్ర్య సమరయోధుడు, భూస్వాముల, పెత్తందారుల పెత్తనంపై పోరాటం చేసిన శెట్టూరు మండల కేంద్రానికి చెందిన చెట్ల రుద్రప్ప అనారోగ్యంతో కన్నుమూశారు. శెట్టూరు గ్రామ పంచాయితీ సర్పంచుగా ప్రజలకు ఎన్నో సేవలందించారు. సిపిఐ సీనియర్ నాయకుడుగా శతాధిక వృద్ధుడు కామ్రేడ్ చెట్ల రుద్రప్ప (వాల్మీకి) అనేక సేవలు అందించి ప్రజల మన్ననలు పొందారు. వాల్మీకుల చైతన్యం కోసం అనేక పోరాటాలు చేశారు. శుక్రవారం అనారోగ్యంతో పరమపదించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని గ్రామస్తులు దేవున్ని ప్రార్థించారు.

చెట్ల రుద్రప్ప

కామ్రేడ్ చెట్లు రుద్రప్ప మరణం.. సిపిఐ పార్టీకి తీరని లోటు

శెట్టూరు, నవంబర్ 4 ప్రభాతవార్త : కామ్రేడ్ చెట్లు రుద్రప్ప మరణం.. సిపిఐ పార్టీకి తీరని లోటు అని సిపిఐ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు ఆయన ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కామ్రేడ్ చెట్లు రుద్రప్ప శెట్టూరు గ్రామనివాసి, జిల్లాకేంద్రంలో నీరం రాజశేఖ ర్‌రెడ్డి,తరిమెలనాగిరెడ్డి, ఐదుకల్లు సదాశివన్ నాయకత్వంలో కళ్యాణదుర్గం తాలూకా పి.ఎస్.శర్మ నేతృత్వంలో 1952వ సంవత్సరంలో కమ్యునిస్టు పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. జిల్లా కేంద్రంలో ఆరామ్ హోటల్‌లో కా.గణేనాయక్, నాగిరెడ్డి,గోపాలకృష్ణలతో సభలు, సమావేశాల్లో ఎర్రిస్వామి, కమ్యునిస్టు పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఆనాడే కృష్ణానది జలాలను రాయలసీమకు మళ్లించాలని అనేనినాదాన్ని కరపత్రాలు పద్దతిలో ఎద్దులబం డి ద్వారా ప్రచారం చేశారన్నారు. 1981వ సంవత్సరంలో గ్రామ సర్పంచుగా ఎన్నికై కంబదూరు సమితి పరిధిలోనే నీతి, నిజాయితీ, నిబద్ధత గల విలక్షణ నాయకుడిగా గుర్తింపు పొందారన్నారు. తండ్రి భావాజాలంతో ప్రభుత్వ ఉద్యోగం త్యజించి తన పెద్దకుమారుడు చెట్ల ఈరన్న తన సర్వీసు కాలమంతా కమ్యునిస్టు పార్టీ అనుబంధ సంస్థ విశాలాంధ్ర బుక్ హౌస్‌లో అంకిత భావంతో పనిచేశారన్నారు. పదవీ విరమణ తరువాత రుద్రప్ప మనవడు చెట్ల ప్రవీణ్ కూడా తాతగారి ఆదేశాల మేరకు ప్రస్తుతం అదే సంస్థలో పనిచేస్తున్నారన్నారు.

కామ్రేడ్ చెట్ల రుద్రప్పకు నివాళులర్పిస్తున్న దృశ్యం

వైకుంఠ రథానికి రూ.2 లక్షల విరాళం అందచేసిన దాత

గోరంట్ల, నవంబర్ 4 ప్రభాతవార్త : మేజర్ పంచాయతీ పరిధిలో మృతి చెందిన వారిని స్మశానవాటికకు తరలించేందుకు సులువుగా వుండేందుకు వైకుంఠ రథాన్ని ఏర్పాటు చేయాలన్న ముఖ్యఉద్దేశ్యంతో సర్పంచు సరోజానాగేనాయక్, పంచాయతీ కార్యదర్శి సతీష్‌కుమార్ దాతలు ఎవరైనా ముందుకు వచ్చి సహాయం చేయాలని కోరగా గోరంట్ల పట్టణానికి చెందిన ఉమామహేశ్వరరావు తన వంతు సాయంగా శుక్రవారం 2 లక్షల రూపాయల విరాళాన్ని అందచేశారని పంచాయతీ కార్యదర్శి తెలిపారు. అదేవిధంగా దాతలు సహాయ సహకారాలు అందించి వైకుంఠ రథానికి విరాళం అందచేయాలని కోరారు.

మానవ తప్పిదాలు.. వన్య ప్రాణులపై భారం

బొమ్మనహాళ్, నవంబర్ 4 ప్రభాతవార్త : మండలపరిధిలోని దర్గా హొన్నూరు గ్రామంలో విద్యుత్ ప్రమాదంలో కూలీలు మృతిచెందడం పాఠకులకు తెలిసిందే. ప్రభుత్వ అధికారులు, విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రమాదం జరిగితే విద్యుత్ బోర్డు చైర్మన్ పిచ్చుకులపై నిందలు వేయడం ఎంత వరకు సమంజసమని స్థానిక రైతులు ఆవేదం వ్యక్తం చేశారు. మానవ తప్పిదాలను మనుషులు ఒప్పుకోకపోవడం, నోరు లేని జంతువులపై నిందలు వేయడం సమంజసం కాదని స్థానికులు అన్నారు. ఇకనైనా విద్యుత్ అధికారులు విద్యుత్ లైన్లను పరిశీలించి ఇక ముందు ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు.

14,15వ ఆర్థిక సంఘం నిధులు తిరిగి తమ ఖాతాలకు మళ్లించాలి

ఎంపికి వినతిపత్రం అందచేస్తున్న సర్పంచులు

చిలమత్తూరు, నవంబర్ 4 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం పంచాయితీల విద్యుత్ బకాయిల కోసం గతంలో తమ ఖాతాల నుండి మళ్లించిన 14,15వ ఆర్థిక సంఘం నిధులు తిరిగి తమ ఖాతాలకు జమచేయాలని సర్పంచులు శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపి గోరంట్ల మాధవ్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం విడుదలైన 15వ ఆర్థిక సంఘం మొదటి ఏడాది రెండవ విడత నిధులను కూడా తమ బిల్లులు చెల్లింపులకు వినియోగించుకునే అవకాశం కల్పించాలన్నారు. పంచాయతీల విద్యుత్ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలని, హరిత రాయబారులకు జీతాలు స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ ద్వారానే చెల్లించాలని ఎంపిని కోరారు. ఈ కార్య క్రమంలో పంచాయతీల సర్పంచులు పాల్గొన్నారు.

బసవన్నపల్లిలో ఎన్‌టిఆర్ ఆరోగ్య వైద్యశిబిరం

వైద్యశిబిరానికి హాజరైన వారు

లేపాక్షి, నవంబర్ 4 ప్రభాతవార్త : హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సూచన మేరకు లేపాక్షి మండల కన్వీనర్ జయప్ప ఆధ్వర్యంలో మండలం లోని గ్రామ పంచా తీల్లో నదమూరి బాలకృష్ణ ఏర్పాటు చేసిన ఎన్‌టిఆర్ ఆరోగ్య రథం ద్వారా వైద్యసేవలు అందించాలన్న ఉద్దేశ్యం తో పాటు మండల కన్వీనర్ జయప్ప దృఢసంకల్పంలో భాగంగా కంచిసము ద్రం పంచాయతీలోని బసవన్నపల్లి గ్రామంలో శుక్రవారం ఎన్‌టిఆర్ ఆరోగ్య రథం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. విషయ ం తెలుసుకున్న బసవన్నపల్లి గ్రామస్తులు వైద్యశిబిరానికి వచ్చి చికిత్సలు పొందారు. ఈ సందర్భంగా హాజరైన వారికి డాక్టర్ ఆదేశ్‌బాబు మహిళా ఆరోగ్య సిబ్బంది వైద్యసేవలు అందించి మందులు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే బాలకృష్ణ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో వుంచుకుని ఎన్‌టిఆర్ ఆరోగ్య వైద్యరథం ద్వారా శిబిరాలు నిర్వహించి రోగులకు ఉచిత వైద్యం అందించినందుకు బసవన్నపల్లి గ్రామస్తులు ఎమ్మెల్యే బాలకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ అధ క్షులు రవి, లక్ష్మినారాయణప్ప, తిప్పారెడ్డి, రామాంజి, గంగాధర్పప, ప్రకాష్‌రెడ్డి, మల్లికార్జునస్వామి, తదితరులు పాల్గొన్నారు.

గోపిదేవరపల్లిలో శుద్ధజల వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించిన ఎంపిపి

శుద్ధ జల కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపిపి వెంకటరత్నమ్మ

లేపాక్షి, నవంబర్ 4 ప్రభాతవార్త : మండలంలోని గోపిదేవరపల్లి గ్రామంలో శనివారం ఎంపిపి వెంకటరత్నమ్మ, మండల కన్వీనర్ నారాయణస్వామిలు వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించారు. ఎంపిపి నిధులతో ఈ వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి వెంకటరత్నమ్మ స్విచ్ ఆన్‌చేసి వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. గోపిదేవరపల్లిలో శుద్ధజల నీరు లేక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొనడంతో గ్రామస్తులు ఎంపిపి, మండల కన్వీనర్ దృష్టికి తీసుకరావడంతో వారు స్పందించి మండల పరిషత్ నిధులతో వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చేయడంతో ఆ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి, మండల కన్వీనర్ మాట్లాడుతూ గోపిదేవరపల్లి గ్రామంలో శుద్ధ జల ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం తమకెంతో ఆనందంగా వుందన్నారు. మండలంలో మరిన్ని అభివృద్ధి పనులు చేసేందుకు తమవం తు కృషిచేస్తామని వారు తెలిపారు. ఈ సందర్భంగా గోపిదేవరపల్లి గ్రామస్తు లు వారికి కృతజ్ఞతలుతెలిపారు. ఈ కార్య క్రమంలో జెడ్‌పిటిసి శ్రీనివాసరెడ్డి, మండల ఉపాధ్యక్షులు అంజనరెడ్డి, లేపాక్షి సర్పంచు ఆదినారాయణ, స్థానిక నాయకులు ప్రభాకర్, మంజు, తదితరులు పాల్గొన్నారు.

వేరుశనగవామి దగ్ధం 2 లక్షల నష్టం

పరిశీలిస్తున్న ఎంపిపి,అధికారులు

బ్రహ్మసముద్రం నవంబర్ 04 ప్రభాతవార్త,: మండలంలోని పిల్లలపల్లిగ్రామంలో గురువారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు వేరుశనగ వామికి నిప్పంటించారు. పిల్లలపల్లి గ్రామానికి చెందిన మాజి సర్పంచ్ వెంకటేశులు తనకున్న 5 ఎకరాలలో వేరుశనగపంటను తోలగించి వాముకు వేసిన రైతుకు నిరాశే మిగిలింది గురువారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు వాముకు నిప్పుపెట్టడంతో పూర్తిగాకాలి బూడిదయిందని రైతు అవేదన వ్యక్తం చేశారు సుమారు 2 లక్షలదాకా నష్టం జరిగిందని రైతు వెంకటేశులు అన్నారు.విషయం తెలుసుకొన్న ఎంపిపి కంభం చంద్రశేకర్‌రెడ్డి,అధికారులతో కలిసి పరిశీలిచారు

స్వాతంత్ర్య సమరయోధుడు రుద్రయ్య మృతి బాధాకరం

స్వాతంత్ర్య సమరయోధుడు రుద్రప్పతో ప్రజాసంఘాల నాయకులు(ఫైల్)

కళ్యాణదుర్గం, ప్రభాతవార్త : స్వాతంత్ర్య సమరయోధుడు, కా మ్రేడ్ రుద్రయ్య (92) మృతి చెందడం పట్ల పలు ప్రజాసంఘాల నాయకులు తీవ్ర సంతాపాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా స్థానికంగా ఏర్పాటు చేసిన సంతాప కార్యక్రమంలో వినియోగదారుల సంఘం అధ్యక్షులు చల్లా కిశోర్‌కుమార్, జర్నలిస్టుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లింగప్రసాద్‌లు మాట్లాడుతూ ఇటీవల కళ్యాణదుర్గంలో నిర్వహించిన 75 సంవత్సరాల స్వాతంత్ర్యసమరయోదుల సన్మాన సభలో ప్రత్యేకంగా పాల్గొన్న రుద్రయ్య తన జీవిత విశేషాలను, ఉద్యమ స్ఫూర్తిని వివరించి భావితరాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు.ఈ సందర్భంగా టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి కాలువ శ్రీనివాసులు చేతుల మీదుగా స్వాతంత్ర్యదినోత్సవ జ్ఞాపికను అందుకున్న అనతికాలంలోనే మృతి చెందడం బాధాకరమన్నారు. అయన ఆత్మకు శాంతికలగాలని మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో డిఎన్‌మూర్తి,మల్లికార్జున,ఓబుళరాజు,ప్రిన్సిపాల్ మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షిలో రెండు రోజుల పాటు జాతీయ సదస్సు

మాట్లాడుతున్న మైనాస్వామి

హిందూపురం టౌన్, నవంబర్ 4 ప్రభాతవార్త : ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి వీరభద్రస్వామి ఆలయం కట్టడాలు, శిల్పకళ, చరిత్రపై డిసెంబర్ 14,15 తేదీల్లో రెండు రోజుల పాటు జాతీయ సదస్సు నిర్వహించనున్నట్లు సదస్సు సంచాలకులు మైనాస్వామి తెలిపారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లేపాక్షి ఆలయానికి యునెస్కో శాశ్వత గుర్తింపు ఆవశ్యకత అనే అంశంపై రెండు రోజుల పాటు సదస్సు నిర్వహిస్తామన్నారు. ఇందులో విజయనగర సామ్రాజ్యంలో ఆలయాల వైభవం, లేపాక్షి ఆలయ కట్టడాలు, శిల్పకళ, అదేవిధంగా గుత్తి, పుట్టపర్తి, పెనుకొండ, హేమావతిలతో బృహత్ పర్యాటక వలయం ఏర్పాటు అంశాలపై పరిశోధన పత్రాలను సమర్పించేందుకు ఆహ్వానిస్తున్నామన్నారు. ఇందులో తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో 43 పేజీలకు మించకుండా పరిశోధన పత్రాలను అందించాలని పేర్కొన్నారు. పరిశోధన పత్రాలను నవంబర్ 30లోగా సంబంధిత మెయిల్‌కు పంపాలన్నారు. పూర్తి వివరాలకు 9502659119కు సంప్రదించాలని తెలిపారు.

స్వచ్ఛ హిందూపురంగా తీర్చిదిద్దుదాం

-మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వరరావు

సమావేశంలో మాట్లాడుతున్న కమీషనర్

హిందూపురం, నవంబర్ 4 ప్రభాతవార్త : పట్టణాన్ని స్వచ్ఛ హిందూపురంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మున్సిపల్ కమీషనర్ డాక్టర్ వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ పట్టణంలో పారిశుద్ధ్యంలో సమూల మార్పులు తీసుకరావాలని ఎంపిక చేసిన వార్డుల్లో ఇప్పటికే ఇంటింటికి చెత్త సేకరణ కార్యక్రమం జరుగుతోందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సూచించిన మార్గదర్శకాల్లో ప్రభుత్వం విధించిన పన్ను వసూళ్లలో చాలా వార్డుల కార్యదర్శులు వెనుకబడ్డారని ఈ పన్ను వసూలు వేగవంతం చేయాలన్నారు. హోటళ్లు, కళ్యాణమండపాలు, ప్రైవేటు హాస్టళ్ల నుండి తప్పనిసరిగా యూజర్ చార్జీలు వసూలు చేయాలని సూచించారు. ప్రతి రోజు ఉదయం 5.30 గంటలకే పారిశుద్ధ్య కార్మికులకు ఎఫ్‌ఆర్‌ఎస్ విధానం ద్వారా హాజరు తీసుకోవాలన్నారు. పట్టణంలోని ప్లాస్టిక్ నిషేధాన్ని కఠినంగా అమలు చేయాలని ప్రతి దుకాణం వద్ద చెత్తబుట్టలు ఏర్పాటు చేయాలన్నారు. ప్లాస్టిక్ నిషేధంపై ఇప్పటికే ముమ్మరంగా దాడులు నిర్వహిస్తున్నామని దీనిని మరింత కఠినంగా పూర్తి స్థాయిలో అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మండల తెలుగు యువత నూతన అధ్యక్షుడు ఎంపిక

తెలుగు యువత అధ్యక్షుడుగా ప్రమాణం చేస్తున్న బాయినేని నవీన్

కణేకల్లు, నవంబర్ 4 ప్రభాతవార్త : మండల తెలుగు యువత నూతన అధ్యక్షులు ఎంపిక కార్యక్రమాన్ని తెలుగుదేశం సీనియర్ నాయకులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు హాజరై పట్టణ శివారులోని సాయిబాబా ఆలయంలో స్వామివారిని దర్శించుకుని అక్కడి నుంచి చంద్ర రైస్ మిల్ వరకు పార్టీ శ్రేణులతో కలిసి పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభకు హాజరై మండల యువత అధ్యక్షుడిగా బాయినేని నవీన్ తెలుగు దేశం పార్టీ శ్రేణులు, జనసంద్రోహం మధ్యన ప్రమాణ స్వీకారంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాపై నమ్మకంఉంచి నాకు తెలుగుయువత అధ్యక్షుడుగా ఎన్నుకున్నందుకు పార్టీ కొరకు, తెలుగు యువత కొరకు ఎల్లవేళలా కృషి చేస్తానని, అదే విధంగా 2024లో తెలుగుదేశం పార్టీని అతిపెద్ద మెజార్టీతో గెలిపించుకుని చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా, రాయదుర్గంలో ఎమ్మెల్యేగా కాలవ శ్రీనివాసులను గెలిపించుకుంటామన్నారు.

మాజీ మంత్రి కాలవశ్రీనివాసులు మాట్లాడుతూ..: ఒక నాయకుడిగా ఎదగాలంటే అది ప్రతిక్షణం ఒక మంచి అవకాశం గుణపాఠం అని ఎన్ని ఇబ్బందులు వచ్చిన ధైర్య సాహసాలతో పార్టీ నాయకులను, కార్యకర్తలను కలుపుకుంటూ అక్రమ కేసులకు, బెదిరింపులకు బెదరకుండా నడిపించే వాడే నాయకుడని, అందుకు నేను నా పార్టీ నాయకుల కొరకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ఒక నాయకుడిగా మీకు అండగా ఉంటానని ఎవరికి భయపడాల్సిన పని లేదని, ఇక జగన్ ప్రభుత్వ పతనం మొదలైనట్టే కాబట్టి ప్రతి నాయకుడు కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేసే 2024లో తెలుగుదేశం పార్టీ గెలవాలని గెలిపించుకోవాలని సభాముఖంగా తెలియజేశారు. ప్రస్తుతం నవంతకుల పరిపాలన చూస్తున్నామని, ఇందుకు నిదర్శనంగా తెలుగు దేశం పార్టీ జెండా పట్టుకుంటే అమ్మఒడి, వృద్ధాప్య పింఛన్‌ని తీసుకొస్తారేమోనని భయం నీ వీడి రాక్షసులను తరిమికొట్టాలని తిరిగి రామరాజ్యంరావాలంటే తెలుగుదేశం పార్టీ గెలవాలని ఆయన తెలిపారు. ఇక మూడున్నర సంవత్సరాల పొద్దు పుట్టింది. వైసీపీ ఇక చీకటిమయం అయిపోయిందని పొడిచే పొద్దు రేపటి భవిష్యత్తు మనదే తెలుగు దేశం పార్టీ నాయకులదే అని కొనియాడారు. ఈ కార్యక్రమాలు మాజీ ప్రకృద్దిన్ లాలప్ప మ ఇల్ చంద్ర చిన్న ఫకృద్దీన్ వరుణ్, మహేస్, టిడిపి నాయకులు అందరూ పాల్గొన్నారు.

విద్యుత్ ప్రమాదంలో పెరిగిన మృతుల సంఖ్య

మృతి చెందిన లక్ష్మి

బొమ్మనహాళ్, నవంబర్ 4 ప్రభాతవార్త : మండల పరిధిలోని దర్గా హొన్నూరు గ్రామంలో గత బుధవారం విద్యుత్ ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న లక్ష్మి (44) బళ్లారి నిమ్స్‌లో చికిత్స పొందుతూ శుక్రవారం సాయంత్రం మృతిచెదినట్లు మృతురాలి కుమారుడు వన్నూరు స్వామి తెలిపారు. వారు ఇచ్చిన సమాచారం మ ఏరకు చికిత్స పొందుతూ మృతి చెందగా ఆమె భౌతిక కాయాన్ని వైకాపా నాయకులు సందర్శించి రెండు నిమిషాలు మౌనం పాటించి ఆమె ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడు వారి కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని, ప్రభుత్వం నుంచి అందే సంక్షేమ పథకాలు వారి కుటుంబానికి అందే విధంగా చూస్తామని వైకాపా నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. వీరితోపాటు వైస్ ఎంపిపిలు కందేపల్లి రమేష్, నాగరత్నమ్మ, దర్గాహొన్నూరు సర్పంచు శకుంతలమ్మ, శ్రీధరఘట్ట సర్పంచు యోగేశ్వర్‌రెడ్డి, బొల్లనగుడ్డం సర్పంచు గాదిలింగ, కోఆప్షన్ మెంబర్ మహబూబ్ బాషా, చెన్నరాయుడు, యల్లప్ప, మనోహర్ శెట్టి తదితరులు పాల్గొన్నారు.

పశువుల సంత నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

-పంచాయతీ కార్యదర్శి సతీష్‌కుమార్

గోరంట్ల, నవంబర్ 4 ప్రభాతవార్త :

ప్రభుత్వ ఆదేశాలను దిక్కరించి రైతులు గాని, దళారులు గానీ పట్టణంలోని పశువుల సంత నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శి సతీష్‌కుమార్ శుక్రవారం తెలిపారు. దేశవ్యాప్తంగా పశువులకు లంపిస్కిన్ వ్యాధి సోకడంతో పశువులు మృత్యువాతపడుతున్నాయని మండల వ్యాప్తంగా వున్న రైతులు సహకరించి ప్రభుత్వ ఆదేశాలను అమలు చేసి పశువుల సంత నిర్వహించరాదని ఒకవేళ అలా నిర్వహిస్తే పశువులు తరలించే వాహనాలకు 5 వేల రూపాయల చొప్పున జరిమానా ఒక పశువుకు వెయ్యి రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

బిజెపి యువమోర్చ మండల అధ్యక్షులు వి.బాబు మృతి

నివాళులు అర్పిస్తున్న దృశ్యం

శెట్టూరు, నవంబర్ 4 ప్రభాతవార్త : కళ్యాణదుర్గం నియోజకవర్గం శెట్టూరు మండల మాకొడికి గ్రామానికి చెందిన బిజెపి యువ మోర్చ (బిజెవైఎం) మండల అధ్యక్షులు వి.బాబు(28) యాక్సిడెంట్ కారణంగా స్వర్గస్తులయ్యారు. భౌతిక కాయానికి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బంగారు మల్లారెడ్డి, అసెంబ్లీ నాయకులు ముప్పూరి దేవరాజు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాబు మరణించడం భారతీయ జనతా పార్టీకి చాలా తీరని లోటు అని అన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం నిస్వార్థంతో రాజకీయ క్షేత్రంలో పనిచేస్తున్నటువంటి బాబు, మా మధ్య లేకపోవడం చాలా బాధాకరం అని అన్నారు. బిజెపి జిల్లా పార్టీ తరుపున వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు వెంకటరమణ స్వామి, బిజెపి యువ నాయకులు నగేష్, విజయ్, కిసాన్‌మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పాల బాండ్ల ఆంజినేయులు, కళ్యాణదుర్గం పట్టణ అధ్యక్షులు రామకృష్ణ, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు నాగరాజు, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

వాహనం ఢీ కొని ఇద్దరు వ్యక్తులు మృతి

-సంఘటనా స్థలాన్ని పరిశీలించిన సిఐ

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి

గోరంట్ల, నవంబర్ 4 ప్రభాతవార్త : మండల పరిధిలో గుర్తుతెలియని వాహనం ఢీ కొని ఇద్దరు వ్యక్తులు మృతి

03ATP04_03ATP04.qxd 04-11-2022 PM 11:32 Page 1

ప్రశ్నించే గొంగును నొక్కేస్తున్న జగన్ సర్కార్

చింతకాయల అయ్యన్నపాత్రుడు అరెస్టు అప్రజాస్వామికం - విలేఖరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ నేతలు

పామిడి, అక్టోబర్ 04 ప్రభాతవార్త

పాలకులు అవలంభిస్తున్న నిర్లక్ష్య విధానాలను ప్రశ్నిస్తున్న గొంతులను జగన్మోహన్‌రెడ్డి సర్కార్ నొక్కేస్తోందని టిడిపి రైతు విభాగం జిల్లా అధ్యక్షులు ఎం.హెచ్.లక్ష్మినారాయణరెడ్డి ధ్వజమెత్తారు. టిడిపి మాజీ మంత్రి చింఒతకాయల అయ్యన్నపాత్రుడు ఆయన కుమారుడు చింతకాలయ విజయ్‌ను పోలీసులు అర్ధరాత్రి అరెస్టు చేయటం అప్రజాస్వామికం అని ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థను కాలరాస్తోందని శుక్రవారం తన స్వగృహం నందు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎం.హెచ్.లక్ష్మినారా యణరెడ్డి మండిపడ్డారు. వైసీపీ అరాచక పాలనకు చింతకాయల ఆయన్న పాత్రుడు అయన కుమారుడు చింతకాయల విజయ్ అరెస్టే ఇందుకు నిదర్శనం అన్నారు. దనా ర్జనే ధ్యేయంగా వ్యవహరిస్తున్న పాలకులు ప్రజాభ్యున్నతిని మరచి జీవించే హక్కులను కాలరాస్తున్నారన్నారు. ఉత్తరాంధ్రలో అధికారపార్టీ పాల్పా డుతు న్న అవినీతి, అక్రమాలను ప్రశ్నిస్తున్న చింతకాయల అయ్యన్న పాత్రు డును అర్ధరాత్రి అరెస్టు చేయటం ధురా గ్రర్హపు చర్య గా అభివర్ణించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను అభాసుపాలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజాక్షేత్ర ంలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. గుత్తి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మెన్ కత్రిమల ప్రభాకర్‌చౌదరీ మాట్లాడుతూ జగన్ రాక్షస పాలనకు ప్రజలు చరమగీతం పాడే రోజులు దగ్గర పడ్డాయన్నా రు. ప్రభుత్వ వైఫలం బయట పడినప్పుడల్లా ప్రజల దృష్టిని మళ్లించేందుకు ప్రతిపక్షపార్టీ నా యకులపై తప్పుడు కేసులను బనాయించటం పాలకులకు పరిపాటిగా మారిందన్నారు. రాష్ట్రంలో నీచ రాజకీయాలకు పాల్పడుతూ అరాచక పాలనను కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి రాబోవు ఎన్నికల్లో తగిన గుణపాఠం నేర్పుతూనే చంద్రబాబును ముఖ్య మం త్రిని చేద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు. సమావేశంలో పట్టణ కన్వీనర్ జిం కల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి వడ్డే శివ, మైపార్టీ కన్వీనర్ కొట్టం మాలిక్, ఎస్టీసెల్ జల్లా అధ్యక్షులు రమేస్ నాయక్, నగర పంచాయతీ మాజీ చైర్మెన్ గౌస్‌ఫీర, మాజీ ఎంపీటీసీ సభ్యులు జయకుమార్, నల్లబోతుల శ్రీని వా సులు, మాజీ కౌన్సిలర్లు టి.టి.రమణ్ రావు, వై.యూ.రామాంజనేయలు, నాయకులు సూర్య నారాయణ, రంగముని, రామగిరి లక్ష్మన్న, మాదవ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎం.హెచ్.లక్ష్మినారాయణరెడ్డి

నకిలీ ఓట్లకు అడ్డుకుంటాడని డిఇఓ శామ్యూల్ అత్యవసర బదిలీ

- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్లప్రక్రియలో గోల్‌మాల్ - అంబేద్కర్ విగ్రహం ఎదుట ఎఐఎస్ఎఫ్ నిరసన

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 4 ప్రభాతవార్త

ఎమ్మెల్సీ ఓట్ల ప్రక్రియలో అధికార పార్టీ గోల్ మాల్‌ను అడ్డుకుంటున్న జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్‌ను అక్రమంగా బదిలీ చేశారని వెంటనే ఆ పాలని ఎఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు విద్యార్థులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సం దర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు కుళ్లాయి స్వామి, చిరంజీవి సంయుక్తంగా మాట్లాడుతూ.. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల నమోదు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహిస్తున్న డిఇఓ ను బదిలీ చేయడం దారుణమన్నారు. రాష్ట్రప్రభుత్వం ఓటమి భయంతోనే నిజాయితీ ప్రదర్శించిన అధికారిని అక్రమ బదిలీ చేసిందని మండిపడ్డారు. ప్రభుత్వ ఉపాధ్యాయుల ఓట్లు అధికార వైసీపీకి మద్దతుగా లేక పోవడంతో ప్రజాప్రతినిధులు ఇంతటి దారు ణానికి పాల్పడ్డారని వ్యాఖ్యా నించారు. ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాలతో డబ్బులు ఒప్పందం కుదుర్చుకుని బోగస్ ఓట్లను ఎన్‌రోల్ చేయించారన్నారు.

నిరసన తెలియజేస్తున్న ఎఐఎస్ఎఫ్ నాయకులు

బెస్త కులస్తులకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించాలి

- శిగనమల నియోజకవర్గ బెస్త సేవా సంఘం మహా సభ పిలుపు

అనంతపురం, నవంబర్ 4 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం నగరంలోని ఆదర్శ నగర్‌లో గంగపుత్ర కమ్యునిటీ హాల్‌లో బెస్త సేవా సంఘం ఆధ్వర్యంలో మహా సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మహాసభ శింగనమల నియోజకవర్గ బెస్త సేవా సంఘం కమిటీ 60 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిదంఇ. ఈ సందర్భంగా జిల్లా నాయకులు మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి నేటి వరకు రాజకీయ పార్టీలు బెస్త కులాన్ని ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నాయే గానీ వారికి ఎటువంటి రాజకీయ ప్రాధాన్యత కల్పించలేదని, రాబోయే కాలంలో బెస్తలకు రాజకీయ పార్టీలు తమ తమ పార్టీలలో సముచిత స్థానాన్ని, గౌరవాన్ని, కల్పించి అన్ని స్థాయిలలో జరిగే ఎన్నికల్లో ప్రాధాన్యత కల్పించకపోతే అటు వంటి రాజకీయ పార్టీలు బహిష్కరించి, సంఘటితంగా ఎదిరించి, ఎదుర్కొంటామని, ముక్త కంఠంతో హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా మండల, గ్రామసాయిలో సంఘాన్ని నిర్మించి, వార్డు స్థాయి నుంచి ఎమ్మెల్యే స్థాయి వరకు రాజకీయంగా ఎదగాలని తీర్మానించారు. అందుకు బెస్త కులస్తులందరూ సంసిద్ధులు కావాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ అధ్యక్షులుగా బెస్త రమేష్, ప్రధాన కార్యదర్శిగా బెస్త నారాయణస్వామి, కోశాధికారిగా కాటమయ్య, 40 మంది ఉపాధ్యక్షులు, 25 మంది కార్యదర్శిలుగా, కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శింగనమల నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి బెస్త కులస్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. సేవా సంఘం జిల్లా అధ్యక్షులు కెవి. రమణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో బెస్త సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు అశ్వర్థనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి బెస్త భాస్కర్, జిల్లా గౌరవ అధ్యక్షులు బెస్త బాలసుబ్రమణ్యం, లక్ష్మినారాయణ, చంద్రబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు గంగప్ప, బాలన్న, గిరిధర్, రాజేశ్వరి, జ్యోతి, కుళ్లాయప్ప, నారాయణమూర్తి, ఓబులయ్య, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బెస్త సేవా సంఘం నాయకులు

డిఇఓ బదిలీ ఆపాలని నిరసన.. కలెక్టర్‌కు వినతి

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 4 ప్రభాతవార్త

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు ప్రక్రియలో ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించి ఎన్నికల కమిషన్ నిబంధనలు సక్రమంగా అమలు చేస్తున్న కారణంగా నిజాయితీ నిబద్ధత కలిగిన అనంతపురం జిల్లా విద్యాశాఖాధికారి బదిలీ చేయడం అసంబద్ధం అని నిజాయితీ అధికారికి ప్రభుత్వ బహుమానం బదిలీనా అని జిల్లా కలెక్టరేట్‌ఎదుట ఎపిటిఎఫ్ 1938 నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు హృదయరాజు మాట్లాడుతూ.. ఎంఎల్‌సి ఎన్నికల ప్రక్రియలో భాగంగా నిబంధనలకు లోబడి నిజాయితీగా వ్యవహరించిన విద్యాశాఖ అధికారి శామ్యూల్‌ని ప్రభుత్వం బదిలీ చేయడం ద్వారా నిజాయితీ అధికారులను అభద్రతా భావంలోకి నెట్టేప్రయత్నం చేస్తోందని వెంటనే డిఇఓ అసంబద్ధ బదిలీ ఉత్తర్వులని ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు రవీంద్ర, శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర నాయకులు కులశేఖర్‌రెడ్డి, విశ్వ నాథరెడ్డి, వెంకటరెడ్డి, నాయకులు వెంకట సుబ్బయ్య, శ్రీనివాస్‌నాయక్, రామకృష్ణ, ముస్తఫా, రమేష్‌రెడ్డి, బాలసుబ్ర హ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలియజేస్తున్న ఎపిటిఎఫ్ 1938 నాయకులు

బదిలీని ఆపాలని కలెక్టర్‌కు వినతిస్తున్న ఎపిటిఎఫ్ నాయకులు

స్కూల్‌గేమ్స్ క్రీడాకారులు నియోజకవర్గ స్థాయికి ఎంపిక

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 4 ప్రభాతవార్త

ఉమ్మడి జిల్లాలు అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి నియోజకవర్గ స్థాయిలో వివిధ క్రీడాంశాలలో కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, టెన్నికాయిట్, త్రోబాల్, యోగ, అథ్లెటిక్స్, బాల్‌బాడ్మింటన్, షటిల్‌కాక్, బాడ్మింటన్ పోటీలునిర్వహించి నియోజకవ్గ స్థాయి టీములను ఎంపిక చేశారు. అలా ఎంపికైన టీంలు 14 నియోజక వర్గాల నుంచి జిల్లాస్థాయిలో ఎంపికలు , పోటీలు నిర్వహించడం జిల్లాలో ఎంపిక కాబడిన క్రీడాకారులు అనంతపురం జిల్లా తరుపున రాష్ట్రస్థాయికి పంపడం జరుగుతుందని డిఇఓ శామ్యూల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ 9 క్రీడాంశాలు వివిధ వేదికలలో వివిధ తేదీలలో జరుగుతాయని, ఇందుకు సంబంధించిన క్యాలెండర్‌ను విడుదల చేయించామన్నారు. ఈ కార్యక్రమంలో డిఇఓతోపాటు అనంతపురం, మీనాక్షి, శ్రీసత్యసాయి జిల్లా స్కూల్‌గేమ్స్ కార్యదర్శి ఎ.రవికుమార్, అనంతపురం జి.అంజన్న, సత్యసాయి జిల్లా కోఆర్డినేటర్ ఎ ల్.నాగరాజు, మొరాజ్జీయాదవ్, ఎ.వేణుగోపాల్ సంయుక్త ప్రకటన ద్వారా తెలియజేశారు.

ఏఆర్ హెడ్‌కానిస్టేబుల్‌గా ఇద్దరికి పదోన్నతి

- జిల్లాఎస్పీని కలిసి కృతజ్ఞతలు తెలిపిన పిసిలు

అనంతపురం క్రైం,
నవంబర్ 4 ప్రభాతవార్త

అనంతపురం ఏఆర్ విభాగంలో పనిచేస్తున్న ఇద్దరు కానిస్టేబుళ్ళకు ఏఆర్ హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి లభించింది. దూద్‌వలి, మసూద్ పీరాలు, ఏఆర్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి పొందారు. వీరిలో మసూద్ పీరా జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కిరప్పను మర్యాద పూర్వకంగా కలిసి పదోన్నతి కల్పించడంపై కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్‌నాథ్, సుధాకర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

ఎస్పీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్న పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుళ్లు

సీజనల్ వ్యాధులపై జాగ్రతగా ఉండాలి..డిఎంహెచ్‌ఓ

బుక్కరాయసముద్రం,
నవంబర్ 4 ప్రభాతవార్త

సీజనల్ వ్యాదుల పై ప్రజల ఽజాగ్రతగా ఉండాలి ఏ మైన అనా రోగ్య సమస్యలు వస్తే వెంటనే డాక్ట ర్‌ను సంప్రదించాలని డిఎం హెచ్‌ఓ విశ్వనాథ్ పిలుపునిచ్చారు. శుక్రవారం బుక్కరాయ సముద్రం మండల పరిదిలోని బొమ్మలా టపల్లి గ్రామంలో పర్యటించారు. ఆయనతోపాటు డిఐఓ యుగందర్, ఫ్యామిలి ఫిజిషియన్ ప్రోగ్రాం నోడల్ ఆఫీసర్ సుజాత పర్యటించారు. అనంతరం గ్రామంలోని సచివాలయంలో జరుగుచున్న ఫ్యామిలి ఫిజిషియన్ కార్యక్ర మాన్ని పరిశీలించారు.గ్రామాల్లో నీటి నిల్వలు లేకుండ చూడాలన్నారు.నీరు నిల్వ ఉండడం వలన అక్కడ దోమలు ఉత్పత్తి అయ్యి విషజ్వరాలు వచ్చే అవకాశం ఉందన్నారు.గ్రామాల్లో నీరు నిల్వ ఉన్న చోట వేస్టు ఆయిల్ చల్లాలని సూసించారు.గ్రామంలో నూతనంగ నిర్మిస్తున్న విలేజ్ హెల్త్ క్లినిక్‌ను సంద ర్శించారు.ఈ కార్యక్రమంలో కొర్రపాడు పిహెచ్‌సి వైద్యుడు డాక్టర్ వినోద్‌కుమార్ వైద్యసిబ్బంది తదితిరులు పాల్గొన్నారు.

తనికి చేస్తున్న డిఎంహెచ్‌ఓ

సిఫార్సు బదిలీలు రద్దు చేయాలి

- నవ్యాంధ్ర టీచర్స్ అసోషియేషన్ విజ్ఞప్తి

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 4 ప్రభాతవార్త

బదిలీ షెడ్యూల్ కోసం ఉపాధ్యాయులు దాదాపు 6 నెలలుగా ఎదురు చూస్తున్నారని, రేషనలైజేషన్ జీఓపై ఉపాధ్యాయ సంఘాల విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకుని రేషనలైజేషన్ జిఓపై ఉపాధ్యాయ సంఘాల విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకుని రేషనలైజేష్ జీవో సవరించి ఉపాధ్యాయుల సర్దుబాటు చేసి వెంటనే బదిలీల షెడ్యూల్ ప్రకటించాలని నవ్యాంధ్ర టీచర్స్ అసోషియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు కరణం హరికృష్ణ, మాగంటి శ్రీనివాసరావులు ఒక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.

ఎస్కేయూ వైస్ ఛాన్సలర్‌ను కలిసిన సిఐ మోహన్

ఎస్కేయూ,
నవంబర్ 4 ప్రభాతవార్త

ఎస్కేయూ వైస్ ఛాన్స్‌లర్ ప్రొ.రామకృష్ణారెడ్డిని ఇటుకలపల్లి సర్కిల్ నూతన సిఐ మోహన్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అం దించారు. ఈ సందర్భంగా ఎస్కే యూలో శాంతి భద్రతల పరిరక్షణకు మా వంతు కృషి చేస్తామని వైస్ ఛాన్సలర్ ప్రొ.రామకృ ష్ణారెడ్డితో సిఐ మోహన్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్సై శ్రీకాంత్ యాద వ్ పాల్గొన్నారు.

విసికి పుష్పగుచ్చాలు అందజేస్తున్న సిఐ మోహన్

విద్యుత్ తీగలు తగిలి మహిళ పరిస్థితి విషమం

విద్యుత్ తీగలు తగిలి గాయపడి మహిళ శ్యామల

కిందకు వేలాడుతున్న విద్యుత్‌వైర్లు

నార్పల రూరల్, నవంబర్ 4 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని బాలనాగివీధిలో వెంకటరాముడు భార్య శ్యామలకు శుక్రవారం ఇంటిమేడపై విద్యుత్ తీగలు తగలడంతో విద్యుత్‌షాక్‌కు గురై ఆమె పరిస్థితి విషమంగా మారింది. మండల విద్యుత్‌శాఖ అధికారులకు పలు మార్లు విద్యుత్ తీగలు చాలా మంది ఇంటిపైన వున్నాయని వాటిని తొలగించాలని వినతిపత్రాలు అందచేసినా స్పందించకపోవడంతో ఇలాంటి సంఘటనలు ఇదివరకే చాలా జరిగాయని స్థానికులు చెబుతున్నారు. కొంతకాలం క్రితమే కేశవ, మొరుసు భాస్కర్‌రెడ్డి ఇంటిలో షార్ట్‌సర్క్యూట్ వల్ల ఆస్తినష్టం జరిగినా విద్యుత్‌శాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. మండల విద్యుత్‌శాఖ ఎఇ రఘునాథ్‌బాబు తన నిర్లక్ష్యం వల్ల శ్యామలకు మేడపై విద్యుత్ తీగలు తగలడంతో విద్యుత్‌షాక్‌కు గురై కిందపడిందన్నారు. వెంటనే మెరుగైన వైద్ యం కోస ం 108లో అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించా రు. పరిస్థితి విషమంగా వుండడంతో అక్కడి నుండి కర్నూల్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. విద్యుత్‌శాఖ అధికారులు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

పిఎం గ్రామీణ ఆవాస్ యోజన ఇళ్లు గ్రౌండింగ్ చేయండి

- జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

అనంతపురం, నవంబర్ 4 ప్రభాతవార్త బ్యూరో

నవంబర్ రెండో వారంలోగా ప్రధానమంత్రి గ్రామీణ ఆవాస్ యోజన ఇళ్లన్ని గ్రౌండింగ్ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి అధికారులను ఆదేశి ంచారు. శుక్రవారం మధ్యా హ్నం క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ హౌసింగ్ అంశంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ.. డిసెంబర్ మూడో వారంలో నిర్వహించనున్న మెగా గృహ ప్రవేశ కార్యక్రమానికి జగనన్న లేఅవుట్లను సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దాల న్నారు. ఇళ్ల నిర్మాణాలకు ఇసుక, సిమెంట్‌లను అందించాలని మైన్స్ అధికా రులు, స్పెషల్ ఆఫీసర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆన్సెట్ సీఈఓ కేశవ నాయుడు, జడ్పి సీఈఓ భాస్కర్‌రెడ్డి, ఆర్డిఓలు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ నాగలక్ష్మి

కరువు జిల్లాకు నజరానా సూపర్ స్పెషాలిటీ దవాఖానా

(మొదటి పేజీ తరువాయి) ఉన్నాయి. వైద్యం విషయంలో న్యూరో సర్జన్ మెడికల్ సర్జన్, గుండె సంబంధిత వైద్యం ఎండ్రో కైనాలజీ చక్కెర ధైరాయిడ్ వ్యాధులు కిడ్నీ సంబంధిత వ్యాధులకు ఈ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో వైద్యం లభిస్తుంది. ఈ ఆసుపత్రి నిర్మాణం మొగ్గలా తొడిగింది. అది మహా వృక్షంలో పేద రోగులకు కామధేనువుల కల్పవృక్షంలో తోడ్పడి లక్షలాది మంది కరువు జిల్లా ప్రజలకు ప్రాణదానం కల్పించే విధంగా పేరొందాలని జిల్లాప్రజానీకం ఆశిస్తోంది. చివరగా జిల్లా ప్రజానీకం ఆశా కోరిక ఏమంటే 150 కోట్ల నిధులతో ఆధునిక ఆసుపత్రి నిర్మాణం అత్యంత అనుభవం కలిగిన వైద్యులతో మానవత్వం మూర్తీభవించిన వైద్యోనారాయణోహరి అనే అత్యంత దయ కలిగిన డాక్టర్లతో సేవలు దొరికితే ఈ ఆసుపత్రి జిల్లా ప్రజలకు వరమవుతుందని భావిస్తూ కరువు సీమలో సామెతను చెబుతున్నారు. ఎద్దు చూస్తే ముద్దొస్తోంది.. ఈడుపుచూస్తే.. ఏడుపొస్తోంది. లాగా కాకుండా ఉండాలని.. గుడిలోని దేవుని విగ్రహం భాగుంది.. అధాయత్మికతతో నిండి ఉండి పూజారి మాత్రం మంత్రాలు చదవలేడు.. అనే విధంగా కాకుండా ఈ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అత్యంత అనుభవం కలిగిన గుండె ఆపరేషన్లు కిడ్నీ మార్పిడి తదితర దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం చేసే అనుభవం కలిగిన వైద్యులు ఈ ఆసుపత్రికి తరలి వచ్చి వైద్యోనారాయణో హరి అనే వైద్యుడు దేవునితో సమానం అనే సామెతను నిజం చేస్తే ఈ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి రోగులు పట్ల ఆధునిక దేవాలయంలో విలసిల్లుతుందని వెల్లసిల్లాలని జిల్లా ప్రజానీకం ఆశిస్తోంది. ఇన్ని సౌకర్యాలు ఉన్న ఈ ఆసుపత్రిలో వైద్యం మొత్తం ఉచితమేనని ముఖ్య పరిపాలన అధికారి డా.ఆచార్య శ్రీనివాస్‌శౌరి తెలిపారు.

నకిలీ విలేకరులు, యూట్యూబ్‌లపై చర్యలు తీసుకోండి

- బళ్లారి జిల్లా వర్కింగ్ జర్నలిస్టుల సంఘం వినతి

వినతి పత్రం అందజేస్తున్న జిల్లా వర్కింగ్‌జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు యాల్పి వలీబాషా, పదాధికారులు

బళ్లారి, నవంబర్04, ప్రభా తవార్త ; బళ్లారి జిల్లాలో నకిలీ విలేకరులు, అనధీకృత యూ ట్యూబ్ ఛానెళ్ల బెడద యథేచ్ఛగా కొనసాగుతుందని, దీనివల్ల ఇబ్బ ందులు తలెత్తుతున్నాయని, తక్ష ణమే అటువంటి వారిపై చర్యలు తీసు కోవాలని బళ్లారి జిల్లా వర్కి ంగ్ జర్నలిస్టుల సంఘం జిల్లాధికారి పవన్‌కుమార్‌కు విజ్ఞప్తి చేసింది. శుక్రవా రంనాడు జిల్లాధికారి పవన్‌కుమార్ మాల పాటిని తన చేంబర్‌లో కలిసిన జిల్లా జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు యాల్పి వలీబాషా తదితర పదాధికా రులు ఎటువంటి అనుమతులు లేకుండా, చెలామ ణిలో లేని చానళ్ల పేర్లతో నకిలీ జర్నలిస్టులు జిల్లావ్యాప్తంగా సంచరిస్తూ సార్వజనికుల నుంచి, వ్యాపారుల నుంచి, అధికారుల నుంచి డబ్బు వసూలు చేస్తున్నారని, ఇటువం టి వారి నుంచి జిల్లా వర్కింగ్ జర్నలిస్టులకు ఇబ్బ ందులు తలెత్తాయని, తక్షణమే అటువంటి వారిని గుర్తించి చర్య లు తీసుకో వాలని జిల్లాధికారికి అందజేసిన వినతి పత్రంలో విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం స్వీకరించిన జిల్లాధికారి జిల్లా సమాచార వార్తాధికారితో చర్చించి చర్యలు తీసుకుం టా మని హామీ ఇచ్చారు. ఈ సందర్భంలో సంఘం ప్రధాన కార్యదర్శి వి.రవి, ఉపాధ్యక్షులు మోకా మల్లయ్య, గురుశాంత్, కోశాధికారి నాగరాజస్వామి, సం ఘం రాష్ట్రస్థాయి సమితి సభ్యులు వీరభద్రగౌడ, పదాధికారులు జంబునాథ్, వెంకటేశ్‌దేశాయ్, పంపన్నగౌడ తదితరులు పాల్గొన్నారు.

నారా భరత్‌రెడ్డిచే కుక్కర్ల పంపిణీ

బళ్లారి, నవంబర్04, ప్రభాతవార్త ; టచ్ ఫార్ లైఫ్ సంస్థ అధ్యక్షుడు, జిల్లా కాంగ్రెస్ యువ నాయకుడు నారా భరత్‌రెడ్డి నగరంలోని వివిధ వార్డుల్లో మహిళలకు కుక్కర్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇటీవలే నారా భరత్‌రెడ్డి జన్మదినం జరుపుకున్న నేపథ్యంలో నగరంలోని వివిధ వార్డుల్లో మహిళలకు కుక్కర్లను అందజేయాలన్న నిర్ణయం మేరకు కుక్కర్లను పంపిణీ చేస్తున్నట్లు అభిమానులు పేర్కొన్నారు. రాష్ట్ర విధానసభ ఎన్నికలు నాలుగైదు నెలల్లో జరగాల్సి ఉండగా బళ్లారి కాంగ్రెస్ టికెట్ ఆశించే వారిలో నారా భరత్‌రెడ్డి కూడా ఒకరు. శుక్రవారం నుంచే కుక్కర్ల పంపిణీ కార్యక్రమం లాంఛనంగా ప్రారంభమైన శనివారం నుంచి విస్తృతంగా కుక్కర్లను మహిళలకు పంపిణీ చేస్తుండడం కనిపించింది. కుక్కర్ బాక్సుపై నారా భరత్‌రెడ్డి ముఖచిత్రాన్ని కూడా ముద్రించారు. మహిళలతో తన పుట్టినరోజు సందర్భంగా కుక్కర్లను పంపిణీ చేస్తున్నట్లు చెప్పి వాటిని అందజేశారు. ఎన్నికల దృష్టితో కుక్కర్లను పంపిణీ చేయడంలేదని, తన పుట్టిన రోజు సందర్భంగా నగరంలో అన్ని ఇళ్లకు వెళ్లి మహిళలకు కుక్కర్లను గిఫ్ట్‌గా ఇవ్వాలని నిర్ణయించిన నేపథ్యంలో కుక్కర్లను పంపిణీ చేస్తున్నట్లు, తన పుట్టినరోజు నాడు సూర్యగ్రహణం ఉన్నందున సాధ్యపడలేదని తెలిపిన ఆయన, శుక్రవారం నుంచి ఈ కార్యాన్ని ప్రారంభించినట్లు, ఇందులో రాజకీయంలేదని తెలిపారు. నగరంలోని దాదాపు అన్ని వార్డుల్లో సంచరించి 40 రోజులపాటు ఈ కుక్కర్లను మహిళలకు అందజేస్తున్నట్లు, ఇందుకోసం సుమారు 70 వేల కుక్కర్లను కొనుగోలు చేసినట్లు నారా భరత్‌రెడ్డి మీడియా ప్రతినిధులకు చెప్పారు.

మహిళలకు కుక్కర్లు పంపిణీ చేస్తున్న నారా భరత్‌రెడ్డి

మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

- ఇచ్చిన మాట కట్టుబాటు ఉన్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

రాప్తాడు,
నవంబర్ 4 ప్రభాతవార్త)

రాప్తాడు మండల పరిధిలోని చెర్లోపల్లి ఆమంలో గత వారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రమేష్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి దగ్గరికి వచ్చి మే డం రమేష్ చనిపోవడం జరిగిందని మాకు కుటుంబం జరగడానికి ఇబ్బందిగా ఉందని, ఎమ్మెల్యేకు విన్న వించుకున్నారు. ఇది విన్న ఎమ్ మ్యే వెంటనే మనస్సు చలించి ఇళ్లు కట్టించి ఇస్తానని జీవనోపాధి కోసం డబ్బులు కూడా ఏర్పాటు చేస్తామని మాట ఇచ్చారు

మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

సాధారంగా రాజకీయ నేతలు ఇచ్చిన మాట నిలబెట్టుకోరంటారు. కానీ రాప్తాడు నియోకవర్గం ఎమ్మెలే య మాత్రం పూట గడవని కుటుంబాలకు ఇచ్చిన మాట ప్రకారం శుక్రవారం ఎంపిపి చిట్రెడ్డి జయలక్ష్మి సత్యనారాయణరెడ్డి, జెడ్పిటిసి పసుపుల హేమావతి, ఆది, మండల కన్వీనర్ జూటూరు శేఖర్ చేతుల మీదుగా మేడం రమేష్ కుటుంబానికి రూ. 50 వేలు, మండల జోత్స్న రూ. 10 వేలు , బడుగ నారాయణప్ప కుటుంబానికి రూ. 10 వేలు అనుకున్న సమయానికి ముందుగానే సహాయం చేసి ఆదుకున్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్న వైసీపీ శ్రేణులు

ఈ క్రాప్ బుకింగ్‌లో వివరాలు చూసుకోవాలి ఏఓ వెంకటేశ్వరప్రసాద్.

అనంతపురం రూరల్, నవంబర్04ప్రభాతవార్త:

ఈ క్రాప్ బుకింగ్‌లో పేర్లు, సర్వే నెంబర్,విస్తీర్ణం తదితర వివరాలను రైతు చూసుకో వాలని రూరల్ మండల వ్యవ సాయశాఖ అధికారి వెంకటేశ్వరప్రసాద్ తెలిపారు. శుక్రవారం పూలకుంట,ఇటుకలపల్లి గ్రామాల్లో గ్రామ స్థాయి వ్యవ సాయ సలహ

04ATP04_04ATP04.qxd 04-11-2022 PM 10:55 Page 1

ఇళ్లపట్టాల పంపిణీకి భూ సేకరణ చేపట్టండి - జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

అనంతపురం, నవంబర్ 4 ప్రభాతవార్త బ్యూరో

నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసేందుకు అవసరమైన భూ సేకరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్‌లు సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 90 రోజుల్లో ఇళ్లపట్టాల పంపిణీ కార్యక్రమం ద్వారా అర్హులుగా గుర్తింపబడినప్పటికీ పట్టా పొందని దాదాపు 8వేల మంది కోసం భూసేకరణ వీలైనంత తొందరగా పూర్తి చేయాలన్నారు. అనంతపురం నగర పరిధిలో కోర్టు కేసులను వెంటనే పరిష్కరించేందుకు అవకాశాలు పరిశీలించాలన్నారు. వలసలు కారణంగా పట్టా పొందని కుటుంబాలను తాత్కాలిక వలసలు, శాశ్వత వలసల వారీగా విభజించి తిరిగి పట్టా కోరే వారి సంఖ్య అంచనాలకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌ఓ గాయత్రి దేవి, ఆర్డీఓలు మధుసూధన్, నిశాంత్‌రెడ్డి, జె.రవీంద్ర, మున్సిపల్ కమిషనర్ భాగ్యలక్ష్మి, అన్ని మండలాల తహశీల్దార్లు, పట్టణాల మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ నాగలక్ష్మి

.ప్రజా సమస్యలపై నిరంతర నిఘ - గడపగడపలో ఎమ్మెల్యే శంకర్ నారాయణ

సోమందేపల్లి, నవంబర్ 4 ప్రభాతవార్త

పరిపాలన ప్రజా రంజకంగా, పారదర్శకంగా కొనసాగాలన్నదే తమ నేత జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమని, ప్రజా సమస్యలపై నిరంతరం నిఘా ఉంచి, వారికి లబ్ది చేకూర్చడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని, పెనుకొండ ఎమ్మెల్యే శంకర్ నారాయణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గీతా నగర్‌లో గడపగడప కార్యక్రమాన్నినిర్వహించగా ఘన స్వాగతం లభించింది. ప్రతి ఇంటి తలుపు తడుతూ నవరత్నాలు అందుతున్న వైనంపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అర్హత ఉండి రానివారికి వారి వివరాలను సంబంధిత అధికారులకు చేరవేస్తూ లబ్ది చేకూరేలా చూడాలని ఆదేశించారు. మండలకేంద్రంలో చేనేతలు అధికంగా ఉన్నారని పలు సమస్యలు కార్మికులు ఎదుర్కొంటున్న విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి పలువురు చేనేతలు తీసుకెళ్లారు. ముడిసరుకుల ధరలు పెరగడం, తయారైనచీరకు గిట్టుబాటు ధర లేకపోవడంతో ఆర్థికంగా నష్టపోతున్నామని వివరించారు. ప్రభుత్వమే సబ్సిడిపై చేనే తలకు రేషం, జెర్రీ, పరికరాలు అందించేలా చూడాలన్నారు. పై విషయాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా నని చేనేతలకు న్యాయం జరిగేలా ఆర్థిఖ పరిపుష్టి చేకూరేలా చూస్తామని హామీ ఇస్తూ కొనసాగారు. కార్యక్ర మంలో పలువురు ప్రజా ప్రతినిధులు, అధికా రులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

తోపుడు బండ్ల వ్యాపారికి సంక్షేమ పత్రాన్ని అందిస్తున్న దృశ్యం

జనవరిలోపు ఫ్లైఓవర్ బ్రిడ్జిని అందుబాటులోకి తీసుకురండి
- అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, నవంబర్ 4 ప్రభాతవార్త

నగరంలోజరుగుతున్న 4లైన్ రోడ్డు పనులను వేగవంతంగా పూర్తి చేసి ఫ్లైఓవర్ బ్రిడ్జిని జనవరిలోపు నగర ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. బళ్లారి బైపాస్ నుంచి పంగల్ రోడ్డు వరకు నగరం మీదుగా జరుగుతున్న 4లైన్ రోడ్డు పనుల్లో భాగంగా టవర్‌క్లాక్ వద్ద రైల్వే ట్రాక్‌పై నిర్మిస్తున్న ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని కాంట్రాక్టర్లు, అధికారులతో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత మాట్లాడుతూ.. నిర్ధిష్ట గడువులోగా 4లైన్ రోడ్డు పనులను పూర్తి చేయాలని సూచించారు. అదే విధంగా ఫ్లైఓవర్ పనులను వేగవంతంగా పూర్తి చేసి జనవరి నాటికి వాహనాల రాకపోకలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అదే విధంగా నడిమి వంకలో జరుగుతున్న రోడ్డు పనులను ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిశీలిం చారు. ఎమ్మెల్యే వెంట పలువురు అధికారులు, నాయకులు నిర్మాణ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను తాత్కాలిక భవనంలో ఏర్పాటు చేస్తాం
- నగర మేయర్ మహ్మద్ వసీం

అనంతపురం, నవంబర్ 4 ప్రభాతవార్త

మైనార్టీ బాలుర రెసిడెన్షియల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలను తాత్కాలిక భవనంలో ఏర్పాటు చేయిస్తామని నగర మేయర్ వసీం పేర్కొన్నారు. గార్లదిన్నెలో తాత్కాలిక భవనంలో నిర్వహిస్తున్న మైనార్టీ బాలుర రెసిడెన్షియల్ ఇంగ్లీష్ మీడియం పాటశాలలను శుక్రవారం మైనార్టీ నేతలు, మైనార్టీ అధికారులతో కలిసి నగర మేయర్ జ్మద్ వసీం పరిశీలించారు. పాఠశాలలో 480 మంది విద్యార్థులు సరైన సౌకర్యాలు లేనిపరిస్థితుల్లో విద్యను అభ్యసిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు మేయర్ వసీం దృష్టికి తీసుకు రాగా మైనార్టీ నేతలు, మైనార్టీ అధికారులతో కలిసి నగర మేయర్ మహ్మద్ వసీం పరిశీలించారు. రాష్ట్రంలోనే ఇంత మంది మైనార్టీ విద్యార్థులు 5వ తరగతి నుంచి 10 వరకు మైనార్టీ విద్య అభ్యసిస్తున్నది ఇక్కడ మాత్రమే అని మేయర్ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన మేయర్ వసీం పాఠశాలలో విద్యార్థు లను గమనించిన వారు అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి దృష్టికి తీసుకెళ్లి నగరం లోనే అన్ని సౌకర్యాలతో తాత్కాలిక భవన ంలో ఏర్పాటు చేస్తామని భరో సా కల్పించారు. ఈ సంద ర్భంగా హాస్టల్‌లో భోజన సౌకరా ర్యలను వారు పరిశీలించారు. మేయర్ వెంట కార్పోరే టర్లు సైఫుల్లా బేగ్, ఇషాక్, మైనార్టీ శాఖ అధికారులు మస్తాన్, రఫీ, కళాశాల ప్రిన్సిపాల్ అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న మేయర్ వసీం

ప్రజా సమస్యలు తెలుసుకునేందుకే గడపగడప

యాడికి, నవంబర్ 4 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కమ్మవీధి, శాంతినగర్ కాలనీల్లో శుక్రవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి స్థానిక నాయకులు, అధికారుల ఆధ్వర్యంలో గడపగడప కార్యక్రమం నిర్వహించారు. ప్రజల సమస్యలు తెలుసుకుని వాటికి పరిష్కారం చూపడమే గడపగడప ప్రధాన ఉద్దేశ్యమని ఎమ్మెల్యే అన్నారు. ఆయా కాలనీల్లో ప్రతి గడపకు కలియతిరుగుతూ జగనన్న ప్రవే శపెట్టిన పథకాల గురించి వివరిస్తూ అర్హులందరికి పథకాలు వస్తున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏఏ కుటుంబం ఎంత లబ్ది పొందిందో బుక్‌లెట్ నందు కనబరిచిన వివరాలను లబ్దిదారులకు తెలియ చేశారు. ప్రజల ఆశీర్వాదం తమకు, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి అం దించాలని ఆయన కోరారు. ఈ కార్య క్రమంలో ఎంపిపి ఉమాదేవి, స ర్పంచు అనురాధ, కన్వీనర్ బొంబాయి రమేష్‌నాయుడు, వెంకటరామిరెడ్డి, బాలా రమేష్‌బాబు, భోగాతి బ్రహ్మానందరెడ్డి, నాగరాజు, రామ్మోహన్, తిరుపతి, ఉపసర్పంచు కాసా చంద్రమోహన్, తలారి నాగేష్, రషీద్, తదితరులు పాల్గొన్నారు.

లబ్దిదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ ఓటను నమోదు చేసుకోండి - ఎమ్మెల్యే సిద్ధారెడ్డి

కదిరి, నవంబర్ 4, ప్రభాతవార్త : కదిరి నియోజకవర్గంలోని అర్హులై ప్రతి గ్రాడ్యుయేట్ ఓటును నమోదు చేసుకోవాలని కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంలో స్థానిక మున్సిపల్ చైర్మెన్ చాంబంలో శుక్రవారం పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలపై ఎమ్మెల్యే అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సిద్ధారెడ్డి మాట్లాడుతూ 2019 అక్టోబర్ 31 తారీఖులోపు డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరూ ఓటును నమోదు చేసుకోవాలన్నారు. అలాగే ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధా యులు ఓట్లను నమోదు చేసుకోవాలన్నారు. ఇదే సందర్భంలో స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశ భవనంలో ఎంపిపి తోట అమర్నాథ్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన శాసనమ ండలి ఎన్నికల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. పట్టభద్రుల శాసనమ ండలి అభ్యర్థిగా వెన్నపూస రవీంద్రారెడ్డి, ఉపాధ్యాయ శాసనమండలి అభ్యర్థి రామచంద్రారెడ్డిని ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలిపించుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపుని చ్చారు. ఈ సమావేశంలో ఎం పిపి తోట అమర్నాథ్‌రెడ్డి, వైస్ ఎంపిపి ఆనంద్‌నాయక్, ఎస్టీ సెల్ క్రిష్ణానాయక్, అగ్రిబోర్డు మెంబర్ సుధీర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పరికి నజిమున్ని సాసాదిక్, వైస్ చైర్మెన్‌లు కొమ్ము గంగాదేవి, రాజశేఖర్‌రెడ్డి, మణికం ఠనాయక్, పిచ్చిలి శంకర, కౌన్సిలర్లు ఖాసీం, రంగారెడ్డి, షబ్బీర్, ఎంఎస్ ఫయాజ్, మురళి, ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

హైమాస్ లైట్లు ప్రారంభించిన మేయర్ మహ్మద్ వసీం

అనంతపురం, నవంబర్ 4 ప్రభాతవార్త

నగరంలోని 18, 23 డివిజన్ల పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన హైమాస్ లైట్లను నగర మేయర్ మహ్మద్ వసీం డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డిలతో కలిసి శుక్రవారం రాత్రి ప్రారంభించారు. ఈసందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ.. నగరానికి నూతన శోభను తీసుకువచ్చేలా రోడ్ల అభివృద్ధిని చేపట్టడంతోపాటు ఆయా రోడ్లలో హై మాస్ లైట్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. గతంలో ఈ రోడ్లలో ప్రయాణం అంటేనే వాహనదారులు ఇబ్బందులుఎదుర్కొనేవారని నేడు సౌకర్యవంతంగా వాహనదారులు ప్రయాణించేలా అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి సహకారంతో నగరంలో అన్ని రోడ్లు అభివృద్ధి చేస్తున్నా మన్నారు. కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ హనుమంతు, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ ఓబిరెడ్డి, కార్పోరేటర్లు సంపంగి రామాంజినేయులు, ముంతాజ్ బేగం, సైఫుల్లా బేగ్, కమల్ భూషణ్, ఎస్ఈ నాగమోహన్, నాయకులు జయరాంనాయుడు, నాగార్జునరెడ్డి, దాదా ఖలందర్, రాజారెడ్డి, డిఈ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

హైమాస్ లైట్లు ప్రారంభించిన మేయర్ మహ్మద్ వసీం

రీ సర్వేలో తప్పులు చేస్తే ఉపేక్షించేది లేదు
- తహశీల్దార్లను హెచ్చరించిన జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

పుట్టపర్తి రూరల్, నవంబర్ 04, ప్రభాతవార్త

ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో జరుగుతున్న భూ రీ సర్వే ప్రక్రియలో తప్పులు చేస్తే ఉపేక్షించే పరిస్థితే లేదని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ తహశీల్దార్లను హెచ్చరించారు. శుక్రవారం స్థానిక కలెక్టర్ కార్యాలయం నందు జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకంపై జరిగిన వర్క్ షాపు నందు కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, డిఆర్‌ఓ కొండ య్య, ల్యాండ్ అండ్ సర్వే సహ సంచాలకులు రామకృష్ణయ్య, జిల్లాలోని ఆర్డఓలు, సంబంధిత తహశీ ల్దార్లు, సర్వే అధికారులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తహశీల్దార్లు ఈ విషయ ంలో ప్రత్యేక చొరవ తీసుకోవాలని, రీ సర్వే అభ్యంతరాలపై విచారణ జరిపి స్పష్టమైన కరాణాలు నివేదిం చాలన్నారు. చుక్కల భూ ములపై నిబంధనలు అనుస రించి అధికారులు నిర్ణయాలు తీసుకోవాలని, జగనన్న శాశ్వత భూ హక్కుతో రానున్న రోజుల్లో భూ సమస్యలకు చెక్ పడుతుందన్నారు. రీ సర్వే అనంతరం కూడా భూ సమస్యలు వస్తే అధికారులే బాధ్యత వహిం చాల్సి ఉంటుందన్నారు. దీంతో కొన్నేళ్ళుగా రైతుల మధ్య ఏర్పడిన వివాదాలు, సమస్యలు శాశ్వతంగా పరిష్కారమవుతాయన్నారు. ఖచ్చితమైన హద్దులతో ఇచ్చే పాసుపుస్తకానికి ప్రభుత్వమే పూచికత్తు వహిస్తుందన్నారు. కొన్ని గ్రామాలలో డ్రోన్ ద్వారా ఛాయా చిత్రాలు తీసినట్లు వివరించారు. 400 గ్రామాలకు ఆర్‌ఓఆర్ దస్త్రాలు సిద్ధమైనట్లు తెలిపారు. జిల్లాలో సుమారు 1500 హైకో ర్టుకు సంబంధించిన రిట్ పిటిషన్లు అందాయని, రోజుకు 20 నుండి 30 పిటిషన్లు రివ్యూ చేయాలన్నారు. 22ఎకు సంబంధించిన వ్యవహారాలన్నీ రిజెక్షన్‌చేసిన వాటిని తన వద్దకు తేవాలన్నారు. జిల్లా లోని తహశీల్దా ర్లు అందరూ సేవాభావంతో పని చేయా లని, భూ సమస్యలలో ఎలాంటి అవినీతికి పాల్పడ కూడదన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం సిసిఎల్ఎ కమీషనర్ కార్యాలయం ఎలా ంటి అవినీతికి పాల్పడినా రెవెన్యూ సిబ్బందిని వెంటనే విధుల నుండి తొలగి ంచడం జరుగుతుందన్నారు. చివరి దశలో వారికి పెన్షన్ కూడా రాకుండా జరుగుతుందని తహశీల్దార్లను హెచ్చరించారు. వివిధ లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేయకుండా పెండింగ్‌లో ఉన్న వాటిని వారంలోగా పరిష్కరించి అర్హులైన లబ్ధిదారులకు అందజేయాలని తహశీల్దార్‌లను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్‌డిఓ తిప్పేనాయక్, కదిరి ఆర్‌డిఓ రాఘవేంద్ర, తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ బసంత్‌కుమార్

పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో సత్తా చాటుదాం - మంత్రి ఉషశ్రీచరణ్

కళ్యాణదుర్గం, ప్రభాతవార్త

రాయలసీమ పశ్చిమ జిల్లా పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెన్నపూసల రవీంద్రరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించి సత్తాచాటాలని రాష్ట్ర స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీచరణ్ పిలుపునిచ్చారు. శుక్రవారం మంత్రి తన క్యాంపు కార్యాల యంలో ఎంఎల్‌సి ఎన్నికలపై నియోజజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ నియోజకవర్గంలో అర్హతగల అందరు పట్టభ ద్రులను ఓటర్లుగా నమోదు చేయడంలో కూడా నాయకులు, కార్యకర్తలు బాధ్యతగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ఓటర్లుగా అన్‌లైన్‌లో కూడా ధరఖాస్తు చేసుకోవడంలో అవగాహన కల్పించాలన్నారు. అనేక సంక్షేమ పథకాలతో ప్రజారంజక పాలన సాగిస్తున్న రాష్ట్ర ప్రభు త్వ ం ప్రతిష్టను నిలుపుకు నేలా ఎంఎల్‌సి ఎన్నికల్లో కూడా సత్తా చాటడంలో ముందు ండాలని పేర్కొన్నారు. ఈ ఎన్నికను ప్రతి కార్యకర్తా, నాయకుడు ప్రతి ష్టాత్మకంగా తీసుకోవాల న్నారు. ఈ కార్య క్రమంలో ఎంపిపి మారుతమ్మ, వైఎస్ ఎంపిపి లక్ష్మికాంతమ్మ, మున్సిపల్ వైస్ చైర్మన్లు జయం ఫణీంద్ర, పూజారి తిమ్మప్ప, మార్కెట్ కమిటీ చైర్మన్ బిక్కి నాగలక్ష్మి, పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు పాల్గొన్నారు.,

పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికలపై సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్

అంతా వైసీపీ నాయకులు చెప్పు చేతుల్లోనే పని చేస్తున్న అధికారులు
- అన్నం పెట్టే రైతుల భూములు లాక్కోవాలని చూస్తున్నారు - కనగానపల్లిలో ఆత్మమత్యయత్నం చేసిన రైతులకు పరిటాల సునీత పరామర్శ - ధైర్యంగా ఉండాలని.. అవసరమైతే న్యాయ పోరాటం చేద్దామని భరోసా కల్పించిన సునీత

చెన్నేకొత్తపల్లి, నవంబర్ 4 ప్రభాతవార్త

వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రశ్నించేవారిని పోలీసుల చేత అణిచివేయిస్తారని అన్నం పెట్టే రైతుల భూములను రెవెన్యూ అధికారుల ద్వారా కాజేస్తారని మాజీ మంత్రి పరిటాల సునీత తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కనగానపల్లి మండలం కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో ఆత్మహత్యాయత్నం చేసిన శ్రీధర్‌ను చెన్నేకొత్తపల్లిలో శుక్రవారం మాజీ మంత్రి పరిటాల సునీత పరిశీలించారు. రామగిరి మండలం కలికివాండ్లపల్లికి చెందిన శ్రీధర్ భూమిని స్థానికంగా ఉన్న వైసీపీ నాయకులు నకిలీ పత్రాలు సృష్టించి కాజేసే ప్రయత్నం చేశారన్నారు. దీనిని రైతులు అడ్డుకున్నా.. రెవెన్యూ అధికారులు శ్రీధర్‌దే భూమి అని తేల్చగా.. ఆర్డిఓపై ఒత్తిడి తెచ్చి భూమిని కాజేస్తున్నా రన్న ఆవేదనతో రైతు ఆత్మహత్య యత్నం చేసుకు న్నారని సునీత అన్నారు. శ్రీధర్ ఈ విషయంలో ధైర్యంగా పోరాడాలని, మేము అండగా ఉంటామని పరిటాల సునీత భరసా ఇచ్చారు.

ఆర్డిఓ ఆర్డర్ ఇస్తే.. జేసి కోర్టుకు వెళ్లామని ఎక్కడా ఆత్మస్థైర్యంకోల్పోవద్దని సూచించారు. మీకు పరిటాల కుటుంబం అండగా ఉంటుందని, భూమి కోసం అవసరమైతే న్యాయ పోరాటంచేద్దామన్నారు. రెవెన్యూ అధికారులు వైసీపీ నాయకులు చెప్పిందల్లా చేస్తూ రైతులకు అన్యా యం చేయడం సరికాదన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో వైసీపీ నాయకులు భూ దాహానికి హద్దే లేకుండా పోయిందని సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు భూములు కాజేయాలని చూస్తున్న వారంతా భవిష్యత్తులో తగిన ప్రతిఫలం అనుభవిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ముత్యాలరెడ్డి, న్యామద్దెల కిష్టప్ప, మాదం సూర్యనారాయణరెడ్డి, కానాశివారెడ్డి, దామాజిపల్లి హరి, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సాక్షాన్ని చూపుతున్న రైతు కుటుంబ సభ్యులు

రైతు కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత

నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కాపు

డి.హిరేహాళ్ నవంబరు 4 ప్రభాతవార్త

డి.హిరేహాళ్ మండలం గొడిసెలపల్లి గ్రామానికి చెందిన వైకాపా నాయకులు, మండల ఉపాధ్యక్షురాలు మూలింటి అనిత భర్త మూలింటి బసవరాజు గుండెపోటుకు గురై గురువారం బళ్ళారి ఆసుపత్రిలో మరణించిన విషయం విధితమే. శుక్రవారం ఆయన స్వగృహం గొడిసెలపల్లి గ్రామంలో ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి వైకాపా నాయకులతో కలసి ఆయన బౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు తన ప్రఘాఢ సంతాపం తెలిపారు. వైకాపా పార్టీ మీ కుటుంబంకు ఎల్లప్పుడు అండగా ఉంటుందని భయపడొద్దని మృతుడి సతీమణి అనితకు, ఆయన కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే మండల వైకాపా నాయకులతో కలసి ధైర్యం చెప్పారు. అనంతరం ఆయన వైకాపా నాయకులతో కలసి పాడె మోస్తూ అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ సంతాప కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ వన్నూరుస్వామి, ఎస్టీసెల్ కార్యదర్శి బోజరాజు నాయక్, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు రవాంద్రనాథ్‌రెడ్డి, సర్పంచులు రాళ్ళ రామలక్ష్మి, శ్రీనివాసులుండ్డి, మల్లికార్జున, వైకాపా సీనియర్ నాయకులు జగదీష్, రాళ్ళ తిమ్మారెడ్డి, జయరాం, రామకృష్ణ, కృష్ణారెడ్డి, సురేష్‌యాదవ్ గ్రామస్థులు హాజరయ్యారు.

వైకాపా నాయకుడి పాడె మోస్తున్న ఎమ్మెల్యే కాపు

భగవాన్ సత్యసాయి జయంతి వేడుకలపై సమీక్ష

(మొదటి పేజీ తరువాయి)

పూర్తి చేయాలన్నారు. పుట్టపర్తి ఆర్‌డిఓ, మున్సిపల్ కమీషనర్, తహశీల్దార్ పర్యవేక్షణలో పై ఏర్పాట్లు జరగాలన్నారు. సంబందిత అధికారులు వాట్సాప్ గ్రూపు తయారు చేసి రోజువారి ఏర్పాట్లపై పనులపై ఆరా తీయాలని అధికారులకు సూచించారు. చిత్రావతి నది నందు గజీతగాళ్ళను అందుబాటులో ఉంచుకోవాలని, మత్స్య శాఖ అధికారులకు సూచించారు. జిల్లా ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్ మాట్లాడుతూ, బాబా 97వ జయంతి వేడుకలను పురస్కరించుకొని గట్టి భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అవసరమైన చోట అదనపు సిబ్బంది ఏర్పాటు చేస్తామని, పట్టణంలోని ముఖద్వాఆరల వద్ద చెక్‌పోస్టులను ఏర్పాటు చేస్తామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జయంతి వేడుకలను పకడ్బందీగా నిర్వహి స్తామన్నారు. అనంతరం ట్రస్ట్ ప్రతినిధి ఎస్‌జి చలం మాట్లాడుతూ, ఈ నెల 12, 13 తేదీలలో నిరంతర అఖండ భజన కార్యక్రమం నిర్వహించడం జరుగు తుందని, 18 నుండి 24వ తేది వరకు బాబా జయంతి ఉత్సవాలు ప్రతి రోజూ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. జయంతి వేడుకలలో 18 నుండి 24వ తేది వరకు కూడా ఉచిత భోజన వసతి కల్పిస్తున్నట్లు తెలియజేశారు. విధుల్లో పాల్గొన్న సిబ్బందికి ప్రత్యేక కౌంటర్ల ద్వారా భోజన వసతి కల్పించడం జరుగుతుందన్నారు. ఈ నెల 23వ తేదిన శ్రీసత్యసాయి జయంతి వేడుకలకు సుమారు 60 వేల మంది భక్తులు పుట్టపర్తికి రానున్నారని, ఆ రోజు కేంద్రమంత్రి పర్యటన ఉంటుందన్నారు. 22వ తేదిన డీమ్డ్ టుబి యూనివర్శిటీ నందు 41వ కాన్వకేషన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇస్రో చైర్మన్ ముఖ్యఅతిథిగా పాల్గొంటార న్నారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్‌డిఓ భాగ్యరేఖ, టూరిజం అధికారి జి.నాగేశ్వర్ రెడ్డి, ఎఎస్‌పిడిసిఎల్ ఈ.శర్వాన్, డిఎఫ్ఓ సోషల్ ఫారెస్ట్ పి.శ్యామల, ఆర్‌టిసి అధికారి టి.మధుసూధన్, పుడా వైస్ చైర్మన్ కె.నరేష్ కుమార్, ఆర్‌డిఓ కరుణాకర్ రెడ్డి, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ రామచంద్ర, ఎంపిడిఓ అశోక్ కుమార్ రెడ్డి, డిపిఓ విజయ్‌కుమార్, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, డ్వామా పిడి రామాంజినేయులు, ఎస్‌సిపిఆర్ గోపాల్ రెడ్డి,ట్రస్ట్ సభ్యులు నారా యణ, కోటేశ్వర్ రావు, గుప్తా, మున్సిపల్ కమీషనర్ వెంకటరామిరెడ్డి, డిఎంహెచ్ఓ ఎస్.వి.కృష్ణారెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

కర్ణాటకలో కేసు నమోదు.. ఆంధ్రాలో సోదాలు

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి జగన్‌కి ఇలాంటి కుట్రలు పని కేసులను నమోదు చేయిం చడం పద్ధతి కాదన్నారు. మొన్న అచ్చం నాయుడు, నిన్న అయ్యన్న పాత్రు డు, నేడు సవితలపై అక్రమ కేసులు బనాయించి భయపెట్టడం జగన్ మోహన్‌రెడ్డికి చెందుతుందన్నారు. ఇలాంటి కేసులు ఎన్ని పెట్టినా తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తగ్గే ప్రసక్తి లేదని ఆయన పేర్కొన్నారు.

మాట్లాడుతున్న సవిత

మాట్లాడుతున్న మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప

సవిత ఇంటి వద్ద తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు

బిసిల ద్రోహి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి : నిమ్మల కిష్టప్ప

బిసిలను అనగదొక్కడమే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జయమని బిసిల ద్రోహి ముఖ్యమంత్రి అని మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప మండిపడ్డారు. సవిత భర్తపై కేసులు బనాయించి మానసికంగా భయపెట్టాలని ఉద్దేశ్యంతోనే ఇలాంటి అక్రమ కేసులు బనాయించారన్నారు. రాత్రి కేసు నమోదు చేసి ఉదయం ఆరు గంటలకి పెనుకొండకు వచ్చి సోదాలు నిర్వహించడం రాజకీయ కుట్రలో భాగమే అన్నారు. తెలుగు దేశం పార్టీకి చెందిన బిసి